

# బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయండి

**జిల్లా కలెక్టర్ అనుదీప్**

స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లు వేగవంతం

టెండర్ సమర్పణకు ఆఖరి గడువు ప్రకటించిన కలెక్టర్

16వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 07, అక్టోబర్ 2025 | 16 పేజీలు

# సల్లబడ్డ సంబురం!



- ఇందిరమ్మ ఇల్లు కట్టేందుకు లబ్ధిదారుల అష్ట కష్టాలు
- తొలి విడత బిల్లు లక్ష రూపాయలు అందజేసిన ప్రభుత్వం
- ఇందిరమ్మ యాప్ పనిచేయకపోవడంతో అప్‌లోడ్ సమస్య
- సెల్ సిగ్నల్ ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్కు గ్రామస్తుల వినతి


2 లో..

**ఇల్లందు రూరల్, ప్రభాతవార్త :** నిరుపేదలు కలలు కంటున్న సొంతింటి నిర్మాణాల ఆశలు ఆవిరవుతున్నాయి. ప్రభుత్వం సొంత ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇంటి పథకం ప్రవేశపెట్టి అండగా ఉండేందుకు ప్రణాళికలు రూపొందించింది. దీంతో పేదలు తమకు పక్కా ఇల్లు మంజూరు కాబోతుందని దరఖాస్తులు పెట్టుకున్నారు. ఇంటి నిర్మాణం పూర్తయితే రూ.3 లక్షలు ఆర్థికంగా సాయం చేసేందుకు ముందుకు వచ్చింది. అన్ని సవ్యంగానే జరుగుతున్నాయి. కానీ బిల్లులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు.

ఇల్లందు మండల పరిధిలోని పూబెల్లి గ్రామపంచాయతీ పైలట్ గ్రామంగా ఎంపికైంది. గ్రామంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 83 మందిని అర్హులుగా ప్రభుత్వం గుర్తించి వారికి ఇల్లు మంజూరు చేసింది. మంజూరు చేసిన వాటిలో 12 ఇల్లులు స్లాబ్ పూర్తి కాగా, 34 ఇంటి నిర్మాణాలు స్లాబ్ లెవెల్ లో ఉన్నాయి. మరికొన్ని ఇంటి బేస్మెంట్ లెవెల్ లో ఉండగా కొన్ని ఇంటి నిర్మాణాలు ప్రారంభానికి నోచుకోలేదు. బేస్మెంట్ లెవల్ కు చేరుకున్న వారికి తొలి విడతగా ప్రభుత్వం లక్ష రూపాయలను మంజూరు చేసింది. లక్ష రూపాయలు సరిపోకపోవడంతో లబ్ధిదారులు కొంతమేర అప్పులు చేసి ఇంటి నిర్మాణాలు పూర్తి చేశారు. పూర్తయిన ఇంటి నిర్మాణాలకు మిగతా బిల్లులు విడతల వారీగా రావాలంటే లబ్ధిదారులు సాంకేతిక సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో సెల్ఫోన్ సిగ్నల్స్ సరిగ్గా లేకపోవడంతో పైలెట్ గ్రామ వాసులకు పుట్టెడు కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. ఇంటి నిర్మాణ దశలో ఉన్న ఫోటోలను ఇందిరమ్మ యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం వీటిని పరిశీలించి విడతలవారీగా బిల్లులు మంజూరు చేస్తుంది. బేస్మెంట్ లెవెల్ కు లక్ష రూపాయలు, స్లాబ్ లెవల్ కు రూ.1.25 లక్షలు, స్లాబ్ వేస్తే రూ. 1.75




# కమల దళం.. సిద్ధం



- బీజేపీ ఖమ్మం టీంను ప్రకటించిన నెల్లూరి
- యువతకు పెద్ద పీట - సమతుల్య ప్రాతినిధ్యం
- పార్టీ విస్తరణ, బలోపేతం లక్ష్యంగా 20 మంది జట్టు
- స్థానిక ఎన్నికల దిశగా బలమైన బృందం సిద్ధం

**ఖమ్మం అక్టోబర్ 6, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పార్టీ బలోపేతం, విస్తరణ లక్ష్యంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించారు. మొత్తం 20 మంది సభ్యులతో కూడిన ఈ బృందంలో యువతకు ప్రాధాన్యం ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే క్రమంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం, యువ నాయకత్వానికి ప్రాధాన్యం, అనుభవజ్ఞులకు బాధ్యతలు

2 లో..

జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోడల్ అధికారుల

# నియామకం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్, హైదరాబాద్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను నిష్పాక్షికంగా, పారదర్శకంగా, సజావుగా నిర్వహించేందుకు వివిధ విభాగాల నోడల్ అధికారులను నియమించామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల ప్రక్రియలో ప్రతీ దశలో సమన్వయంతో పనిచేసి,

2వ పేజీలో...

అంచలంచెలుగా ఎదిగిన ఏసిపి

# సబ్బతి విష్ణుమూర్తి



జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 6



16వ పేజీలో...

- హైదరాబాదులోని స్వగృహంలో గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూత
- మంత్రి గడ్డం వివేక్, మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు
- నేడు వెంగన్నపాలెంలో అంత్యక్రియలు

# సల్లబడ్డ సంబరం!

**(మొదటి పేజీ తరువాయి..)**

లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక రూ. 3 లక్షలు అందజేస్తుంది. కానీ సిగ్నల్ సమస్య తలెత్తుతుండడంతో అధికారులు కూడా తలలు పట్టుకుంటున్నారు. ఇదే విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గ్రామస్తులు పలు మార్లు వినతులు ఇచ్చిన ఫలితం కనపడకుండా పోయింది. నేటి సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న సమయంలో సిగ్నల్స్ లేని గ్రామాలు ఉండడం విచారకరం. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు పలుచోట్ల నుండి తీసుకున్న అప్పులు కట్టలేక, బిల్లులు మంజూరు కావడంలో ఆలస్యం అవుతుండడంతో తీసుకున్న అప్పు వడ్డీ నడ్డి విరిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ స్పందించి గ్రామంలో ముందుగా సెల్ సిగ్నల్స్ వ్యవస్థ సరి దిద్దితే ఫోటోలు అప్ లోడ్ చేయడంతో పాటు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి విడతల వారీగా బిల్లులు మంజూరు అయ్యే అవకాశం ఉందని విజ్ఞప్తి చేస్తున్నారు.

**స్లాబ్ నిర్మాణం పూర్తి చేసేందుకు అవస్థలు ఎదుర్కొంటున్నాం : వరుస సుధా, పూబెల్లి గ్రామం, ఇల్లందు మండలం**



స్లాబ్ నిర్మాణం పూర్తి చేసేందుకు ఎన్నో అవస్థలు పడుతున్నాం. ఉన్నదాన్ని వది లిపెట్టి లేని దాని కోసం పరిగెత్తినట్లు అన్న చందం లా ఉంది. నిలువ నీడ ఇస్తున్న ఇంటిని పగలగొట్టి పక్కా ఇంటి నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ పథకం కింద దరఖాస్తు చేసుకున్నాం. బిల్లులు మంజూరు కావడం లేదు. నిర్మాణాలు చేపట్టడానికి మా వద్ద సొమ్ము లేదు. మంజూరైన ఇంటి పైకప్పు స్లాబ్ నిర్మాణం పూర్తి కాలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఇంటి నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి.

**అన్ని సగం పనులే దాపురించాయి : కుంజా భద్రమ్మ, పూ బెల్లి గ్రామం, ఇల్లందు మండలం.**



ఇందిరమ్మ ఇంటి పథకానికి దరఖాస్తు చేసుకుంటే ఇంటి నిర్మాణం మధ్య లోనే ఆగిపోయింది. అన్ని సగం పనులే దాపురించాయి. అధికారులను ప్రశ్నిస్తే సెల్ సిగ్నల్ సమస్య వస్తుందని చెబుతున్నారు. మా ఊర్లో సెల్ ఫోన్లు పనిచేయవు. మాట్లాడాలంటే కొద్ది దూరం వెళ్లాల్సిందే. ఉన్న ఇంటిని పడగొట్టాం నిలువ నీడ లేదు. త్వరగా పూర్తిచేస్తే గృహప్రవేశం చేద్దామని ఆశగా ఎదురు చూస్తున్నాం. బిల్లులు మంజూరు కావడం లేదు. నిరుపేదలమైన మేము బయట అప్పులు చేసే పరిస్థితుల్లో లేము. అధికారులు స్పందించి మాకు ఇంటి నిర్మాణం పూర్తి చేసి ఇవ్వాలి.

**అలంకారప్రాయంగా సెల్ టవర్ : చీమల నాగమణి, పూ బెల్లి గ్రామం, ఇల్లందు మండలం.**



మా గ్రామంలో సెల్ టవర్ ను ఏర్పాటు చేశారు. దీన్ని చూస్తే ఎత్తుగా ఆకాశాన్ని అంటుతుంది. ఎవరైనా చూస్తే వీధి ఊర్లో సిగ్నల్స్ బాగా పనిచేస్తున్నాయని అనుకుంటారు. కానీ అసలు మా గ్రామంలో సెల్ ఫోన్లు పనిచేయవంటే విన్నవారు మొక్కున వేలు వేసుకోవడం ఖాయం. సెల్ సిగ్నల్ సమస్య గ్రామంన్నలకు తలనొప్పిగా మారింది. ఇంటి నిర్మాణాలు పూర్తి చేసిన వారికి బిల్లులు మంజూరు కావాలన్నా, బేస్మెంట్, లెవెల్ స్లాబ్ లెవెల్ లో ఉన్న ఇంటి నిర్మాణాలకు విడతల వారీగా డబ్బులు మంజూరు కావాలన్నా, ఏదైనా సమస్య వస్తే సంబంధిత అధికారులకు ఫోన్లో సంప్రదించాలన్నా, ఇంటి నిర్మాణాలు పూర్తయినవి యాప్ లో అప్ లోడ్ చేయాలన్న సిగ్నల్స్ తోనే పని ఉంటుంది. ముందుగా దీన్ని సరి చేస్తే సమస్యకు కళ్లెం వేసినట్లు అవుతుంది. అధికారులు ప్రస్తుతం దీనిపై దృష్టి సాధించాలని కోరుతున్నాం.

**బిల్లులు మంజూరు కి కృషి చేస్తాం : స్వాతి ఏ ఈ గృహ నిర్మాణ శాఖ ఇల్లందు**



ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు మంజూరు చేసేందుకు కృషి చేస్తున్నాం. సెల్ సిగ్నల్ సరిగ్గా లేకపోవడంతో ఇందిరమ్మ యాప్ లో ఇంటి ఫోటోలు అప్ లోడ్ కావడం లేదు. దీంతో బిల్లులు విడతల వారీగా లబ్ధిదారులకు మంజూరు అయ్యేందుకు ఆలస్యం అవుతుంది. సిగ్నల్స్ సమస్యను చక్కదిద్దేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం. లబ్ధిదారులు ఓపిక పట్టాలి

# కమలదళం సిద్ధం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇచ్చేలా సమతుల్యత పాటించారు. ముగ్గురు ప్రధాన కార్యదర్శులు, ఆరుగురు ఉపాధ్యక్షులు, ఆరుగురు కార్యదర్శులు, అలాగే ఐటీ, సోషల్ మీడియా, మీడియా కన్వీనర్, కార్యాలయ కార్యదర్శి, కోశాధికారి వంటి బాధ్యతలతో సమగ్రమైన బృందం ప్రకటించారు.

ఈ సందర్భంగా నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ "పార్టీ అభివృద్ధి, ప్రజా సేవే మా ప్రధాన ధ్యేయం. ప్రతి కార్యకర్త, నాయకులు ప్రజల్లోకి వెళ్లి బీజేపీ సిద్ధాంతాలను విస్తరించాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలం మరింత పెరిగేలా అందరం కలసి కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు

భారతీయ జనతా పార్టీ – ఖమ్మం జిల్లా నూతన కార్యవర్గం

1. జిల్లా ఉపాధ్యక్షుడు – వీరవెల్లి రాజేష్ 2. జిల్లా ఉపాధ్యక్షుడు – సుదర్శన్ మిశ్రా3. జిల్లా ఉపాధ్యక్షుడు – బానోత్ రవి రాథోడ్4. జిల్లా ఉపాధ్యక్షుడు – నకిరకంటి వీరభద్రం5. జిల్లా ఉపాధ్యక్షుడు – బట్టు వీరంరాజు 6. జిల్లా ఉపాధ్యక్షుడు – బందారు నరేష్7. జిల్లా ప్రధాన కార్యదర్శి – గుత్తా వెంకటేశ్వర్లు8. జిల్లా ప్రధాన కార్యదర్శి – నల్లగట్టు ప్రవీణ్ కుమార్9. జిల్లా ప్రధాన కార్యదర్శి – నాయుడు రాఘవరావు10. జిల్లా కార్యదర్శి – పమ్మి అనిత 11. జిల్లా కార్యదర్శి – కుంచం కృష్ణ రావు 12. జిల్లా కార్యదర్శి – తమ్మెర రాజిని రెడ్డి13. జిల్లా కార్యదర్శి – రామినేట్టి నాగేశ్వరరావు14. జిల్లా కార్యదర్శి – తోడేపు సాయి దేశ్వరరావు 15. జిల్లా కార్యదర్శి – పల నాగ సురేందర్ రెడ్డి16. కోశా ధికారి – కోనతం లక్ష్మీనారాయ17.మీడియా కన్వీనర్ – నెల్లూరి బేనర్జీ 18. సోషల్ మీడియా ఇన్చార్జ్ – కంధుల శ్రీకృ19. ఐటీ ఇన్చార్జ్ – బోయినపల్లి సురేష్20. కార్యాలయ కార్యదర్శి – నక్కల రవి గౌడ్ నూతనంగా నియమితులైన సభ్యులందరికీ పార్టీ నేతలు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ పునాదులు గ్రామ స్థాయిలో మరింత బలపడేలా ఈ బృందం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.

# బ్యాలెట్ పేపర్ల ముద్రణకు టెండర్లు దాఖలు చేయండి

**ప్రభాతవార్త,ఖమ్మం, అక్టోబర్ – 06:**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ బ్యాలెట్ పేపర్ల ముద్రణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు.అక్టోబర్ 8వ తేదీలోపు టెండర్లు దాఖలు చేయాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టర్ పేర్కొన్నట్లు, ఆర్డర్ ఇచ్చిన నాటినుంచి నాలుగు రోజులలోపు బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తి చేయాలి. ముద్రణకు అవసరమైన సింబల్ బ్లాక్స్, పింక్ మరియు వైట్ పేపర్లు అధికారుల ద్వారా సరఫరా చేయబడతాయి అని తెలిపారు. టెండర్ వివరాలు ప్రకటించిన కలెక్టర్బ్యాలెట్ పేపర్ల ముద్రణలో ఆసక్తి గల సంస్థలు లేదా వ్యక్తులు జిల్లా పరిషత్ సీఈఓ కార్యాలయంలో రూ. 5000 డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లించి టెండర్ ఫారం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు.టెండర్ ఫారాలను అక్టోబర్ 8వ తేదీ లోపు సమర్పించాలి. అదే రోజు సాయంత్రం 4.00 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో టెండర్లను ఓపెన్ చేయడం జరుగుతుంది అని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఎన్నికల సిద్ధతలో వేగం పెంచిన అధికార యంత్రాంగంస్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ దృష్ట్యా బ్యాలెట్ పేపర్ల ముద్రణ, చిహ్నాల సన్నాహాలు, రవాణా ఏర్పాట్లపై జిల్లా పరిపాలన కసరత్తు ప్రారంభించింది.ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని అధికారులు తెలిపారు.

# జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నోడల్ అధికారుల నియామకం

**(మొదటి పేజీ తరువాయి..)**

విధి నిర్వహణలో ఏ లోపం చోటు చేసుకోకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.1. మానవ వనరుల నిర్వహణకు –బి. నాగలక్ష్మీ, జిల్లా విద్యా అధికారి.2. బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణకు– జె. నరేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారి.3. రవాణా నిర్వహణకు – వెంకట రమణ, జిల్లా రవాణా అధికారి.4. శిక్షణ కార్యక్రమాల నిర్వహణకు–కె. శ్రీరామ్, జిల్లా ఉపాధి అధికారి, సాయి కృష్ణ, సబ్జెక్ట్ అసిస్టెంట్, విద్యా శాఖ.5. సామగ్రి నిర్వహణకు–జి. దినేశ్ కుమార్, సహాయ సంచాలకుడు (మైన్స్ జియాలజీ), వై.టి.టి.వి. రమణ రావు, అకౌంట్స్ ఆఫీసర్, జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం.6. ఎంసీసీ (మోడల్ కోడ్ అఫ్ కండక్ట్),ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు – ఎం. విద్యా చందన, (ఎల్.బి.) జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి (డీఆర్డీఏ).7. వ్యయ గణాంకాల సేకరణకు–కె. సంజీవరావు, జిల్లా ప్రణాళిక అధికారి.8. అభ్యర్థుల ఖర్చు లెక్కల పర్యవేక్షణకు – జి. శ్రీనివాస్, జిల్లా ఆడిట్ అధికారి.9. ఫ్లయింగ్ స్క్వాడ్లు డేటా పర్యవేక్షణకు – మధుసూదన్ రెడ్డి, పరిశ్రమల జనరల్ మేనేజర్.10. మోడల్ కోడ్ ఉల్లంఘన కేసుల పరిశీలనకు – ఎం. శ్రీనివాస్ చౌదరి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్.11. చట్టపరమైన కేసుల నమోదు మరియు చర్యలకు – శ్రీ చి. శ్రీనివాస్, ఇన్స్పెక్టర్, స్పెషల్ బ్రాంచ్.12. ఎన్నికల వ్యయ పర్యవేక్షణ నోడల్ అధికారి – ఎ. శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి.13. అబ్జర్వర్ల సమన్వయానికి – ఎస్. త్రినాథ్ బాబు, జిల్లా మేనేజర్, సివిల్ సప్లైస్14. బ్యాలెట్ పేపర్ ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ పంపిణీకి – వి. బాబు రావు, జిల్లా వ్యవసాయ అధికారి.15. మీడియా కమ్యూనికేషన్ మరియు సమాచార ప్రసారానికి – మొహమ్మద్ అజ్గర్ హుస్సేన్, జిల్లా పౌర సంబంధాల అధికారి16. హెల్ప్లైన్, ఫిర్యాదుల పరిష్కారానికి – శ్రీరామ్ సుశీల్ కుమార్, జిల్లా ఇన్ఫర్మాటిక్స్ అధికారి.17. రిపోర్టులు , నివేదికల సమర్పణకు – బి. నాగలక్ష్మి, సీఈఓ, జిల్లా పరిషత్; కె. చంద్రశేఖర్, ఉప సీఈఓ, జిల్లా పరిషత్.18. వెబ్కాస్టింగ్ పర్యవేక్షణకు – జె. సైదేశ్వర రావు , ఈడీఎం, భద్రాద్రి కొత్తగూడెం. హెచ్. వెంకటేశ్వరరావు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి. నోడల్ అధికారులు అందరు ఎన్నికల నిర్వహణలో క్రమశిక్షణతో, సమయపాలనతో పనిచేసి, రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రజాస్వామ్య ప్రక్రియను శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఇసుక అక్రమ రవాణా

**ఎనిమిది ట్రాక్టర్లను సీజ్ చేసిన ఫారెస్ట్ అధికారులు**

**ఒకే కూపనపై రోజుల తరబడి ఇసుక రవాణా**

**పట్టించుకునే అధికారులెవరు**

**ఆళ్లపల్లి 06 అక్టోబర్ ప్రభాతవార్త:**

వడ్డించేవాడు మనవాడు అయితే చివర్లో కూర్చున్న మొదట్లో కూర్చున్న మనకు అందేది అందుతుంది అనే సంధానంగా అక్రమ ఉసిక తెర లేపారు పట్టించుకోనేవాడు ఎవరూ లేరులే ఎవరు పట్టుకున్నా పైన మేము చెపితే పనైపోతుంది లే అనే విధంగా ఉసిక నిలువు దోపిడి తోడుస్తున్నారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ ఉసిక రవాణాకు అంతులేకుండా పోయింది అధికారులు కూపన్లు ఇస్తున్నారు తప్ప ట్రాక్టర్ ఏంటి దానికి నెంబర్ ప్లేట్ ఉందా లేదా ఏ నెంబర్ ప్లేట్ ట్రాక్టర్ తో ఉసికతీసుకు వెళుతున్నారు అధికారులు చూసే పరిస్థితి కూడా లేకుండా పోయిందని ప్రజలు వాపోతున్నారు. ట్రాక్టర్ నెంబర్ ప్లేట్ ఉసిక ఉంటే అధికారులు ఇచ్చే కూపన్ లో ట్రాక్టర్ కు సంబంధించిన నెంబరు ఒకటి ఉంటుంది ఏ రోజు కూడా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు నాలుగో తారీఖు సంబంధించిన కూపనలు ఇప్పటివరకు ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా జరుగుతుంటే ఏ అధికారులు పట్టించుకోకపోవడంతో సోమవారం రాత్రి 7 గంటల సమయంలో రాయిపాడు నుండి ట్రాక్టర్లతో ఉసికవెళ్తుండగా అనంతోగు గ్రామంలో ఆళ్లపల్లి ఫారెస్ట్ రేంజర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఫారెస్ట్అధికారులు అక్రమ ఉసిక రవాణా చేస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేశామన్నారు. అక్రమంగా ఉసుక తరలిస్తున్న ట్రాక్టర్ల యజమానులు నాలుగో తారీఖు సంబంధించిన కూపన్లను చూపించడంతో



ఫారెస్ట్ అధికారులు కంగుతిన్నారు. ఇలాంటి అక్రమ రవాణా ఇసుక ఎన్ని ట్రాక్టర్లు తరలి పోయాయో నని ఉసిక తరలిస్తున్న 8 ట్రాక్టర్లను సీజ్ చేసి ఫారెస్ట్ కార్యాలయంలో పెట్టామని అన్నారు.ఇకనైనా అధికారులు ఇందిరమ్మ పేరిట అక్రమ ఉసిక వెళ్లకుండా నిజమైన ట్రాక్టర్లను నెంబర్ ప్లేట్లను పరిశీలించి నెంబర్ ప్లేట్లు ఉన్నటువంటి ట్రాక్టర్లకే కూపన్లు ఇవ్వాలని నెంబర్ ప్లేట్లు ఒకటైతే కూపన్ లో ఉండే నెంబర్ ప్లేట్లు ఇంకొకటి అని ఈ ఉసిక అక్రమ రవాణాను పట్టించుకోనేవారు ఎవరు ఉండరని అధికారులు కూడా ఎన్నోసార్లు అక్రమ ఇసుక ట్రాక్టర్లను సీజ్ చేసిన పై అధికారుల నుండి ఒత్తిడి రావడంతో ఎన్నోసార్లు వదిలిపెట్టిన దాఖలాలు కూడా ఉన్నాయని సామాన్య మానవుడు అయితే ఒక లెక్క అక్రమ దందాచేసే వారిది మరొక లెక్క అనే విధంగా ఉంటుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు ఫారెస్ట్ అధికారులు సీజ్ చేసిన ట్రాక్టర్ల పై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే

# ఎన్నికలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి: కలెక్టర్





**కొణిజర్ల అక్టోబర్ 06 ప్రభాత వార్త :**

స్థానిక సంస్థల ఎన్నికలకు ఎన్నికల నియామవళిననుసరించి పటిష్టమైన ఏర్పాట్లు, బందోబసు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులకు ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిధిలో తనికెళ్ళ గ్రామ పరిధిలో గల గ్రేస్ జూనియర్ కళాశాల నందు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబందించిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్, తదితర ఏర్పాట్లను స్థానిక జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పారిశీలించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు ఆదేశించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల్లో భాగంగా ఎలక్షన్ కమిషన్ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటనలో భాగంగా.. ఎన్నికల నిబంధనలను అనుసరించి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని, అందులో భాగంగా తొళుత నిర్వాహంచే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఏర్పాట్లు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ వద్ద చేయవలసిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,కౌంటింగ్ హాల్స్, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు , రిసెప్షన్ కౌంటర్స్ ఏర్పాట్లు , కౌంటింగ్ హాల్ లోపల జాలీతో బర్కెటింగ్స్, రిసెప్షన్ కౌంటర్ కు వచ్చిన ఎలక్షన్ సిబ్బందికి , మంచినీటి, భోజన వసతులు , రిసెప్షన్ కౌంటర్స్ కు వచ్చు బస్సుల ట్రాఫిక్ నియంత్రణ , స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు , పకడ్బందీగా నిబంధనకు లోబడి అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్, సీఈఓ జిల్లా పరిషత్, పిడి డిఆర్డి , ఆర్డిఓ , పోలీస్ అధికారులు , ఈఈపిఆర్, స్థానిక కొణిజర్ల తాసిల్దార్ అరుణ, వైరా, చింతకాని మూడు మండలాల ఎంపీడీవో లు , ఎంపీ ఓలు , డిఈపిఏలు , మూడు మండలాల పిఆర్ ఏఈలు, కొనిజర్ల ఆర్ఐ లు, తనికెళ్ల పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

## సాయి భార్గవ్‌ను సన్మానించిన మాజీ జట్పీటిసి



**తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

గ్రూప్ 2 ద్వారా డిప్యూటి తహశీల్దార్ ఉద్యోగం సాధించిన వడ్డే సాయి భార్గవ్‌ను మాజీ జట్పిటిసి దిరిశాల ప్రమీలా దాసూరావు సన్మానించారు. ఇటీవల గ్రూప్ 2 ఫలితాల్లో డిప్యూటి తహశీల్దార్ పోస్టు సాధించి, కలకొడిమ ప్రతిష్ఠను పెంచడం అభినందనీయం అని కొనియాడారు. సాధారణ రైతు కుటుంబానికి చెందిన వడ్డే రమేష్ బాబు, రజని దంపతుల కుమారుడు అయిన భార్గవ్ కు ఉద్యోగం రావడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

## అదృశ్యమైన వ్యక్తి హత్యకు గురైనట్లు అనుమానం?

**కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

అదృశ్యమైన వ్యక్తి హత్యకు గురైనట్లు అ నుమానాలు వ్యక్తమవుతున్నాయి? అందుకు సంబంధించిన వివరాలు బాధిత కుటుంబీకులు, స్థానికులు, విశ్వసనీయ వర్గాల ద్వారా ఇలా ఉన్నాయి. కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన గట్ల వెంకటేశ్వర్లు (38)గత నెల 15న ఉదయం 9 గంటలకు కామేపల్లిలోని బావ కొండా యాదగిరి ఇంటి నుండి బయలుదేరి ఖమ్మం వెళ్తున్నానని చెప్పి తిరిగి రాలేదు. అదృశ్య మైన వెంకటేశ్వర్లు హైదరాబాదులో ఒక అపార్ట్మెంట్ అద్దెకు తీసుకొని విద్యార్థుల హాస్టల్ కు లీజుకిచ్చినట్టు సమాచారం. అప్పుడప్పుడు స్వగ్రామమైన కెప్టెన్ బంజరకు వచ్చినప్పుడు కామేపల్లి లో ఉండే చిన్న బావ కొండ యాదగిరి ఇంటికి వచ్చిపోతుండేవాడు. అందులో భాగంగానే గత నెల 13న వచ్చి బంధువు ల ఇంటిలో ఫంక్షన్‌కు హాజరై 15న బయలుదేరి వెళ్లాడు. బయలుదేరిన అతను కామేపల్లికి గాని, కొత్తగూడెం గాని, హైదరాబాద్ గాని వెళ్ళలేదు. అదృశ్యమైన వెంకటేశ్వర్లు ఫోన్ స్విచ్ ఆఫ్ అయ్యింది. దీంతో అనుమానం వచ్చిన అతని భర్త అదృశ్యంపై పాల్వంచ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. అదేవిధంగా కామేపల్లిలోని అతని చిన్న బావ కొండ యాదగిరి కూడా కామేపల్లి పోలీస్ స్టేషన్లో గత నెల 22న ఫిర్యాదు చేయగా పోలీసులు ఇక్కడ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కాగా అదృశ్యమైన వెంక టేశ్వర్లు హత్యకు గురై ఉంటాడని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు కూడా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసును చేదిం చేందుకు పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. అతని మృతదేహా న్ని గుర్తించేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్టు తెలుస్తుంది. ఖమ్మం సాగర్ కాల్వ వద్ద గుర్తు తెలియని మృతదేహం అవశేషాలు ఉన్నట్లు తెలుస్తుండటంతో ఆ కోణంలో కూడా పోలీసులు తమ దర్యాప్తును కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కేసు పూర్వపరాలు పూర్తిస్థాయిలో తెలియాల్సి ంది. కాగా పోలీస్ అధికారులు ఈ కేసును అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.



## ప్రమాదకరమైన విద్యుత్ తీగలు తొలగించండి.

**ప్రభాతవార్త కోనరావుపే**

ప్రమాదకరమైన విద్యుత్ తీగలు తొలగించాలని కొనరావుపేట మండలం నిమ్మ పెల్లి గ్రామానికి చెందిన కూస బాల్ రెడ్డి అనే రైతు తన ఇంటి పై నుండి విద్యుత్ తీగలు ప్రమాదకరంగా ఉన్నాయి తొలగించమని విద్యుత్ అధికారులకు ఎన్ని మార్లు చెప్పిన పట్టించుకోవడంలేదని వెంటనే విద్యుత్ తీగలు తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలని రైతు కోరారు

## అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్న పోలీసులు
## ఇద్దరు స్నేహితుల అరెస్టు ఒకరు పరారి

**బూర్గంపహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులను బూర్గంపహాడ్ పోలీసులు సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ మెగా ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గం పహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర పంచాయతీ పరిధిలోని జింకల గూడెం గ్రామం వద్ద సోమవారం తెల్లవారుజామున లారీలో అక్రమంగా తరలిస్తున్న పశువులను అదనపు ఎస్సై నాగ బిక్షం పట్టుకున్నారు. పట్టుకున్న పశువులను పాల్వంచ గోశాలకు తరలించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. ఒకరు పరారీలో ఉన్నారని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అదృశ్యమైన వ్యక్తి అస్తిపంజరం లభ్యం ?



**దుమ్ముగూడెం,ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిదిలోని ములకపాడు గ్రామానికి చెందిన సిద్ది రవికుమార్ (30) ఆగష్టు 26వ తేదీ రాత్రి నుంచి అదృశ్యమయ్యాడు. అతని ఆచూకీ కోసం బందువులు, కుటుంబసభ్యులు, స్థానికులు వెతగగా ఎక్కడ అతని ఆచూకీ తెలియకపోవడంతో చివరకు ఆగష్టు 31వ తేదీన కుటుంబసభ్యులు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా .. ములకపాడు గ్రామశివారులోని మామిడి చెట్ల వద్ద ఒక వ్యక్తి అస్థిపంజరం బయటపడింది. దీంతో బంధువులు స్థానికులు ఆ ఆస్థిపంజరాన్ని అదృశ్యమైన సిద్ధి రవికుమార్‌దిగా అనుమానాలు వ్యక్తం చేస్తూ స్థానిక పోలీసు అధికారులు సమాచారం అందించారు. దీనిపై దుమ్ముగూడెం సీఐ టీ.వెంకటప్పయ్యను ప్రభాతవార్తను వివరణ కోరగా విచారణ చేపడుతున్నామని తెలిపారు.




## స్వగ్రామంలో పల్లవికి ఘన సన్మానం



**..ఏదులాపురం మున్సిపాలిటీ, ప్రభాతవార్త :**

ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న తాళ్ళూరి పల్లవిని తన స్వగ్రామం ఆరెంపులలో గ్రామస్థులు ఘన సన్మానం చేశారు. గ్రామంలో సోమవారం మాజీ సర్పంచ్ బండి జగదీష్ ఆధ్వర్యంలో పల్లవికి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పల్లవికి శాలువాలతో సన్మానించారు. పల్లవి తల్లిదండ్రులు రవి, అజితలను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా బండి జగదీష్మా ట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రోగ్రామింగ్లో ఆల్ ఇండియా ట్రేడ్ టాపర్ గా నిలిచి ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా జాతీయ అవార్డు అందుకోవడం అభినందనీయం అన్నారు. పల్లవిని ఆదర్శంగా తీసుకుని నేటి యువతి, యువకులు గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బండి రవికుమార్, మల్లిఖార్జున్, రాధాకృష్ణ, దావూద్, మహేష్ రెడ్డి, విజయ్ రెడ్డి, సురేష్, వెంకటి, అప్పారావు, రమణ, భాస్కర్, యాకయ్య, ఖాసీం, ప్రకాష్ రావు, అప్పిరెడ్డి, నారాయరెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే కోతుల సమస్య పరిష్కరిస్తా- షేక్ మెహరాజ్

**తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త**



తల్లాడ పంచాయితీలో తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే కోతుల సమస్య పరిష్కరిస్తానని సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలవాలనుకుంటున్న షేక్ మెహరాజ్ తెలిపారు. తల్లాడ పంచాయితీలో ప్రధానంగా కోతుల సమస్య ప్రజలను పట్టి పీడిస్తుందని, ప్రజల భాగస్వామ్యంతో పంచాయితీ నిధులు వెచ్చించి, తల్లాడలో కోతులు నిర్మూలనకు కృషి చేస్తానని వెల్లడించారు. క్రైస్తవ సోదరులకు స్మశాన వాటికలకు ప్రహరి లేదని, అలాగే ముస్లిం సోదరుల ఖబర్స్థాన్ అసంపూర్తిగా ఉందని, అలాగే పంచాయితీ కార్మికులు వర్షాకాలంలో తడుస్తూ విధుల్లో పాల్గొంటున్నారని, వారి సంక్షేమం కోసం ఇన్సూరెన్స్ పాలసీలతో పాటు రెయిన్ కోట్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని, తనకున్న పరిచయాల ద్వారా పంచాయితీ అభివృద్ధికి కృషిచేస్తానని, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు.

## ఉత్తేజకరమైన విషయాలు విద్యార్థులకు వివరించాలి



**తల్లాడ, అక్టోబర్ 06, ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని, ఉన్నత స్థానాలకు ఎదగడం జరిగిందని కాకతీయ యూనివర్శిటీ ప్రొఫెసర్ గాదె సమ్మయ్య, ఖమ్మం ఫార్మసీ కాలేజ్ ఆఫ్ చైర్మన్ పోట్ల యేసయ్య చౌదరి, ప్రవాస భారతీయుడు ఎన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం వట్టి కొండ ఝాన్సీ అధ్యక్షతన జరిగిన ఇంటర్నేషనల్ కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉత్తేజకరమైన విషయాలను పిల్లలకు అర్థమయ్యేలా చెప్పి, ప్రతాభవంతులను చేయాల్సిన బాధ్యతను గుర్తు చేశారు.

# సుదీర్ఘ ధర్మ యుద్ధానికి సిద్ధమైన ఆదివాసులు

**-ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్‌గా పూన్నే శ్రీనివాస్ ఎన్నిక**

**-నవంబర్ 16న లక్షలాది మందితో చలో ఉట్నూర్ కి పిలుపు**

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త : చట్టబద్ధతలేని లంబాడా మరియు ఇతర కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ఆదివాసి సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని ఈ విషయంపై దీర్ఘకాలిక ఉద్యమానికి అన్ని ఆదివాసి ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి మహిళ సంఘాలు సంఘటితమై దీర్ఘకాలిక సమరశీల పోరాటాల సిద్ధమవుతున్నట్లు ఆదివాసి సంఘాల జాయింట్ ఆక్షన్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన పున్నేమ్ శ్రీనివాస్ తెలిపారు. భద్రాచలంలో జరిగిన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ ... చట్టబద్ధత లేని లంబాడాలు మరియు మైదాన ప్రాంత తెగులు అక్రమ పద్ధతుల్లో ఎస్టీ జాబితాలో చేర్చడం పట్ల ఇది చారిత్రిక తప్పిదమని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఈ చర్య నాడు జరిగిందని, ఈ సంఘటనను తిరిగి సరి చేయాల్సిన బాధ్యత నేటి పాలకవర్గాల పై ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఇండో ఆర్యన్ మైదాన ప్రతి గిరిజనులు వివిధ రాష్ట్రాల్లో వివిధ రకాలుగా అనగా చౌహన్, రాజపుటు, బంజారా సుగాలి కైతలంబాడి ఉన్న వీరు ఆదివాసి సమాజంలో హక్కులు రిజర్వేషన్లు ఉద్యోగ ఉపాధి సహజ వనరులు భూమి తదితర



గత 50 సంవత్సరాలుగా అక్రమ పద్ధతిలో అనుభవిస్తున్నారని, వెంటనే వారిని ఎస్టీ జాబితాలో తొలగించుటకు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతమైనటువంటి ఆదివాసి ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని తెలిపారు. నేటి నుంచి ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని నీతిగా నిజాయితీగా నిబద్ధతతో శాంతియుతంగా ఉద్యమ ప్రణాళిక చేపడతామని జాబ్ చైర్మన్ పుణ్యం శ్రీనివాస్ తెలిపారు. అనంతరం జాయింట్ యాక్షన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ గౌరవ సలహాదారులుగా కొరసా వెంకటేశ్వర్లు, స్నోదే వీరయ్య, చందా లింగయ్య దొర, రమణాల లక్ష్మయ్య, చిట్టిబాబు, గుండు శరత్, కల్లూరి జయ బాబు ఎన్నికవ్వగా జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గా పున్నే శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా వట్టం ఉపేందర్ వైస్ చైర్మన్ లుగా కోవా దౌలత రావుముఖాసి, ప్నాయ సత్యనారాయణ, ముర్ల రమేష్, వాసం రామకృష్ణ దొర, నరసింహమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముర్రం వీరభద్రం, మడి సాయిబాబు(కోశాధికారి), నాగరాజు, సమ్మయ్య, సర్వేషు, మహిళా ప్రతినిధులుగా కుంజా రమాదేవి ,కణితి రాధా జాయింట్ యాక్షన్ కమిటీ అధికార ప్రతినిధులుగా ఉకే రవి, స్నోయ కన్నరాజు స్టీరింగ్ కమిటీ సభ్యులుగా కురసా నరేష్, రాయ్ సిడం జంగ్ పటేల్, జగ్గా పుల్లయ్య, పాయం రవి వర్మ, పునేం కృష్ణ, పూనం వీరభద్రం, కొమరం కుమార్, సోడే వెంకట్, కడప వామన్ రావు, రామారావు, చందా నరసింహారావు, కనక యాదవరావు, విద్యార్థి మహిళ ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ లు అనుబంధంగా పనిచేస్తాయని వారందరితో డిమాండ్‌ని సాధిస్తామని పేర్కొన్నారు. తొలత రాణి దుర్గావతి విగ్రహానికి పూలమాలలు వేసి నీవాలి అర్పించారు. కోయ, గోండు , కొండారెడ్డి, నాయక పోడు, చెంచు, మన్నువారు,అంధ,తోటి తెగల ప్రతినిధులు పాల్గొన్నారు.భవిష్యత్తు కార్యచరణ 2025 నవంబర్ 16న జరిగే చలో ఉట్నూర్ ద్వారా ఆదివాసి సమాజానికి తెలియపరుస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సమిష్టి కృషితో గెలిపించండి

**-మాజీ,తాజా ఎమ్మెల్యేలు పొదెం, డా.తెల్లం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులను సమిష్టి కృషితో గెలిపించాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావులు కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు. సోమవారం పట్టణంలోని రెడ్డిసత్రం నందు జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిలుగా హాజరై మట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం లో సత్తా చాటే సమయం ఆసన్నమైందని, ప్రతి కార్యకర్త నాయకుడు ఏకమై కృషి చేసి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పార్టీ కోసం అధికారం లేనప్పటి నుండి ఎంతో కష్టపడ్డ కార్యకర్తలను విస్మరించవద్దని శాసనసభ్యులకు తెలియజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాల్సిన అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మొదలైందని, నియోజకవర్గం లో నాయకులు అందరూ సమిష్టిగా కృషి చేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు.ప్రతి జడ్పిటిసి స్థానంకు ముగ్గురు సభ్యులను ఎంపిక చేసి పంపించనున్నట్లు, అలాగే స్థానిక శాసనసభ్యుల సిఫార్సులు కూడా పరిగణనలోకి తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి కార్యకర్తలను కూడా గుర్తించాలని జిల్లా పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య తెలియజేశారు.



# ఎన్నికల్లో గిరిజనుడిగా పోటీ చేసే అర్హత కోదండ రామయ్యకు లేదు

**-జీఎస్టీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ**

చర్ల, ప్రభాతవార్త : కోదండ రామయ్య గిరిజన సర్టిఫికేట్ పేరుతో ఎన్నికల్లో పోటీ చేసే అర్హత కోల్పోయాడని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ అన్నారు. సోమవారం చర్లలో ఆ సంఘ సమావేశం పొన్నం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... చర్ల గ్రామానికి చెందిన గీద కోదండరామయ్య 1988వ సంవత్సరంలో అక్రమంగా స్కూల్ రికార్డులో ఎస్టీ (కోయ) అని నమోదు చేయించుకుని గతంలో పంచాయతీ సర్పంచ్‌గా, ఎంపీపీగా, ఎంపీటీసీగా పలు రకాల పదవులు అనుభవించాడని, వాస్తవానికి ఈయన



ఓసీ కులానికి చెందిన వాడని, తన బోగస్ సర్టిఫికేట్‌తో ఆదివాసీలకు దక్కాల్సిన రిజర్వేషన్ ఫలాలను ఆయన దొడ్డి దారిలో అనుభవించాడని, 2014 నుంచి ఇప్పటి వరకు ఈయన గిరిజనేతరుడు అని రుజువు చేసేందుకు జీఎస్పీ, ఏటీఎఫ్‌లు అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ కోర్టులో సుదీర్ఘంగా ఏడు సంవత్సరాల పాటు వాదనలు నడిచిన తరువాత ఈయన ఎస్టీ సర్టిపికేట్‌ను రద్దు చేసిన సంగతి తెలిసిందేనని అన్నారు. కలెక్టర్ ఆర్డర్‌పై హై కోర్టు అప్పీలు వెళ్ళగా న్యాయస్థానం ట్రైబల్ వెల్ఫేర్ కమీషన్‌ను పూర్తి స్థాయిలో విచారణ చేయాలని ఆదేశించడం జరిగింది. ఈ విషయమై విచారణ చేపట్టిన సంబంధిత శాఖ ఈయన ఎస్టీ కాదని ధృవీకరించినట్లు పాయం సత్యనారాయణ జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనేతరుడు అయిన కోదండరామయ్య త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓసీ నేతగా పోటీ చేయాలే తప్ప .. ఎస్టీ బోగస్ సర్టిఫికేట్‌పైన పోటీ చేస్తే గిరిజన సంఘాల పేరిట పోరాటం చేస్తామన్నారు.ఈ సమావేశంలో పూనెం వరప్రసాద్, చర్ల ఆదివాసీ సంఘాల జేఏసీ చైర్మన్ తాటి రామకృష్ణ, మడప భరత్, కణితి జితేందర్, సర్ప రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విధానానికి లోబడే స్థానిక ఎన్నికల పొత్తులు

**బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ..సిపిఎం**

చర్ల, ప్రభాతవార్త : బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలగాని బ్రహ్మచారి,రేపాకుల శ్రీనివాస్ లు వెల్లడించారు. బిఎస్‌రామయ్య భవన్‌లో జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని, అయినప్పటికీ ఎన్నికల కమిషన్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్ బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెళ్ళడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.బీజేపీ ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు.బీజేపీతో అధికార భాగస్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు.చర్ల మండలంలో 13 సర్పంచ్, 8 ఎంపీటీసీస్థానాలు, జడ్పీటీసీ స్థానం పోటీ చేయాలని అనుకుంటున్నామని, ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్తానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని ఆయన తెలియజేశారు..స్తానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మచ్చ రామారావు, మండల కమిటీ సభ్యులు కారం నరేష్, తాటి నాగమణి, పి.సమ్మక్క,బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ, శ్యామల చంద్రం, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలు ఐక్యమంగా ఉద్యమించి స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదాం



భద్రాచలం,ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలోని స్థానిక కాంట్రాక్టర్స్ అసోసియేషన్ బిల్డింగ్ నందు బిసి ఐక్యవేదిక సమావేశం బొలిశెట్టి రంగారావు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఎంతోకాలంగా బీసీలకు అన్యాయమే జరుగుతుందని, మన హక్కులను సాధించుకోవడంలో వెనకబడి ఉన్నామని, కాబట్టి ఈ సారి ఎన్నికల్లో మన సత్తా సాటి మన బలం ఎంతో చూపి సందర్భం వచ్చింది కాబట్టి బీసీలంతా ఒక తాటి మీదకు వచ్చి అక్టోబర్‌లో జరగబోయే ఎన్నికల్లో అన్నిచోట్ల మన అభ్యర్థులను నిలబెట్టి, మన ఓట్లు మనమే వేసుకొని మన సత్తా చాటాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండారు నాగేశ్వరరావు, గౌరవ అధ్యక్షుడు తమ్మళ్ళ వెంకటేశ్వరరావు (టీవీ), కడియం రామాచారి, తాళ్ల రవికుమార్, ఉపాధ్యక్షులు అనుగోజు నరసింహ చారి, సహాయ కార్యదర్శి మేకల మల్లు బాబు యాదవ్,కోశాధికారి కోపనాతి శాంతారావు, ప్రచార కార్యదర్శి విజ్జిగిరి రాజా కిరణ్, మరియు ముఖ్య నాయకులు అనుమల గంగాధర్ రావు, కొమ్మనాపల్లి ఆదినారాయణ, వాటాడి దుర్గారావు,ఏకుల రామచంద్ర రావు, రాగం నిర్మలానందం, గండేపల్లి హనుమంతరావు, రాజమండ్రిసన్యాసి రావు, తమ్ము జగన్, మల్లాడి చక్రి, వేముల వెంకటేశ్వరరావు, బండారు వెంకట్రావు, అప్పలరాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ I ర్యాంకర్‌కు ఘన సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణంలోని వైయస్సార్ నగర్ లో నివాసం ఉంటున్న యడారి రేవంత్ గ్రూప్1 కు ఎంపికై డిపిఓ పోస్టుకు సెలెక్ట్ అవడం జరిగింది. ఈ క్రమంలో వైయస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వైయస్సార్ నగర్ వాసులు రేవంత్‌ను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. వైయస్సార్ నగర్ లోని కమిటీ అధ్యక్షుడు దల్లి చంద్రశేఖర్ రెడ్డి నివాస గృహంలో జరిగిన సన్మాన సభలో వక్తలు మాట్లాడుతూ...యడారి రేవంత్ వైయస్సార్ నగర్ కి ఆదర్శమని ప్రశంసించారు. పిల్లలు ఇటువంటి యువతను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ తొలి ప్రయత్నం లోనే గ్రూపు1 సాధించటం సంతోషంగా ఉందని, తాను ఇంటి వద్దనే ఉండి పరీక్షకు సన్నద్ధమైనట్లు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్యను అభ్యసిస్తే తప్పకుండా సత్ఫలితాలు ఉంటాయని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కోశాధికారి నామాల సత్యనారాయణ, కార్యదర్శులు కాల్వ అప్పారావు, కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి తోకల చిన్న పాపయ్య, బి.బాబురావు, బండారు మావో కుమార్, శీలం శ్రీనివాసరెడ్డి, ద్రాక్ష విద్యాసాగర్, జి.రాంబాబు, సి.హెచ్ శ్రీనివాస్, మహిళా కమిటీ సభ్యులు భూలక్ష్మి, ఝాన్సీ,రజిని, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి వ్యతిరేకంగా కలిసొచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన..

### బలమైన స్థానాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ

### విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



**కొత్తగూడెం టౌన్, ప్రభాతవార్త, అక్టోబర్ 6:** బిజెపికి వ్యతిరేకంగా కలిసివచ్చే వామపక్ష ప్రజాతంత్ర లౌకిక పార్టీలతో స్థానిక ఎన్నికల అవగాహన కుదుర్చుకుంటామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు వెల్లడించారు. స్థానిక మంచి కంటి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ కొంత గందరగోళంగా ఉందని అయినప్పటికీ ఎన్నికల కమిషనర్ ఇచ్చిన షెడ్యూల్ ఆధారంగా ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలియజేశారు. ఎన్నికల కమిషనర్ ఇచ్చిన షెడ్యూల్ కూడా గందరగోళానికి దారితీసిందని ఆరోపించారు. ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలకు ఒకే షెడ్యూల్ ఇవ్వడం వలన గందరగోళం నెలకొనే పరిస్థితి ఉందని దీనిపై పునరాలోచించి ఒక ఎన్నిక పూర్తయిన తర్వాత మరొక ఎన్నికకు వెళ్లాలని ఆయన సూచించారు. బీసీ రిజర్వేషన్ అంశం కోర్టులో ఉన్నప్పటికీ తీర్పు వెళ్ళడైన సందర్భంలో ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే ఎన్నికలకు తమ సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.బీజేపీని ఓడించడానికి కలిసి వచ్చే పార్టీలతో పొత్తు పెట్టుకుని స్థానిక ఎన్నికల్లో ముందుకు వెళ్తామని అన్నారు.బీజేపీ తో అధికార భాగ స్వామిగా ఉన్న ఏ పార్టీతో కూడా పొత్తు ఉండదని స్పష్టం చేశారు.భద్రాద్రి జిల్లాలో తాము 120 సర్పంచ్, 80 ఎంపీటీసీ, 8 ఎంపీపీ, 6 జడ్పీటీసీ స్థానాల్లో పోటీ చేయాలని అనుకుంటున్నామని ఈ ప్రతిపాదనకు ఒప్పుకునే పార్టీతో కలిసి పోటీ చేస్తామని, లేకుంటే తమకు బలం ఉన్న స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తామని ఆయన విలేకరుల సమావేశంలో తెలిపారు. పొత్తు ఉన్న లేకున్న సిపిఎం బలంగా ఉన్న స్థానాల్లో పోటీ చేస్తుందని, పార్టీ విధానం ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఎన్నికలు సాధనంగా ఉపయోగించుకోనున్నట్లు తెలియజేశారు. గతంలో సిపిఎం గెలిచిన స్తానిక సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దామని ఆదర్శ గ్రామపంచాయతీల అవార్డులు కూడా పొందామని ఆయన తెలియజేశారు. సిపిఎం అభ్యర్థులు గెలిచిన చోట సుపరిపాలన గ్రామాభివృద్ధి లక్ష్యంగా పరిపాలన ఉంటుందని అది సిపిఎం గెలిచిన చోట నిరూపించామని ఆయన తెలియజేశారు.స్తానిక ఎన్నికలో గ్రామాల అభివృద్ధికి అంకితమై పని చేస్తున్న సిపిఎంకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, కే బ్రహ్మచారి ,లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజకం

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వా



**పాల్వంచ రూరల్, ప్రభాతవార్త, అక్టోబర్ 6:** పాల్వంచ మండలంలో కొత్వాల విస్తృత పర్యటన తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు జనరంజక మైనవని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం,సూరారం,లక్ష్మీ మ్రదేవి పల్లి, బసవతారక కాలనీ లలో సోమవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన సమావేశాల్లో కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్,సబ్సిడీపై గ్యాస్ పంపిణీ పథకం,రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా, సన్న ధాన్యం క్వింటాకు 500 రూపాయల బోనస్,రైతు బీమా పౌరసరఫరాల శాఖ ద్వారా సన్న బియ్యం పంపిణీ వంటి పథకాలు చేపట్టిందన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య,పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు అయిత గంగాధర్, చిన్నంశెట్టి లక్ష్మీనరసయ్య, దేవిలాల్, కలగట్ల నాగిరెడ్డి,గంగిరెడ్డి భువన సుందర్రెడ్డి, సామా వెంకటరెడ్డి, పిట్టల రాము, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, ఆడెపు చిన్న వెంకటరామయ్య,ఇమ్మడి వెంకన్న,అజ్మీర జగదీష్, దేవి, రాజశేఖర్,అంకయ్య, భూక్య శంకర్,చాపా ఎర్రయ్య, దేవా, హుస్సేన్, భూక్య కిషన్, భావ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు సమస్యలు పరిష్కరించాలి

**ములకలపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త :**

గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతినెల గ్రీన్ ఛానెల్ ద్వారా మాత్రమే వేతనాలు చెల్లించి,సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ది।గ్యి) మండల కార్యదర్శి గంట శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కు సమస్యలపై కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ఉరితాడులా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వేతనాలు పెంచి, ఎలాంటి పెండింగ్ లేకుండా ప్రతి నెలా గ్రీన్ ఛానెల్ ద్వారా సకాలంలో వేతనాలు చెల్లించాలని అన్నారు.కార్మికులకు కనీస వేతనం ..26,000 ఇవ్వాలి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఈఎస్ఐ, పీఎఫ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యంతో పాటు ..10 లక్షల బీమా సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.తమ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించకపోతే, గత ప్రభుత్వానికి పట్టిన గతే ప్రస్తుత ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షుడు చిక్కుల శ్రీను, కోశాధికారి వర్క రుక్మధరావు, మేకల రమేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు పోటీకి సిద్ధం... సిపిఎం..

**చంద్రుగొండ ప్రభాతవార్త .**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పోటీల్లో నిలిచేందుకు సిపిఎం సిద్ధమైంది. మండలంలో జడ్పిటిసి స్థానంతో పాటు పార్టీకి బలం ఉన్న అన్ని ఎంపీటీసీ స్థానాల్లో తమ అభ్యర్థులను నిలుపుతామని సిపిఎం మండల కన్వీనర్ పెద్దిన్ని సోమవారంవేణు స్పష్టం చేశారు.స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో రామడుగు వెంకటాచారి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వేణు మాట్లాడుతూ మండలంలో అనేక ప్రజా సమస్యలపై ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు .మండలంలో చంద్రుగొండ, గుర్రం గూడెం గ్రామపంచాయతీలతో పాటు ఎంపీటీసీ లను దక్కించుకునేందుకు అధికార ప్రతిపక్ష పార్టీ గట్టి పోటీ సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు ఐలూరి రామ్ రెడ్డి, గాలి రామారావు , రాయి రాజా, మిర్యాల మోహన్ రావు ,భద్రరావు ,గుర్రై గూడెం మాజీ సర్పంచ్ కాకా సీత తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక సంస్థల ఎన్నికల్లో లక్ష్మీదేవిపల్లి మండలంలో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే

### మండల కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కమిటీ



**లక్ష్మీదేవిపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 6:..** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధించటంతోపాటు భద్రాద్రిజిల్లా లక్ష్మీదేవిపల్లిలో మండలంలో శ్రీగిదితో పాటు అన్ని లీశిగిది, సర్పంచ్, వార్డులను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు.తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిగారి సూచన మరియు ఆదేశానుసారం మండలంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కష్టపడే వారి కోసం, నిజాయితీ కల్గిన కార్యకర్తలను అభ్యర్థులుగా బరిలోకి దింపి ఎన్నికల్లో విజయం సాధించాలని మండల నిర్వహణ కమిటీ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తూము. చౌదరి, రిజులీ చౌదరి, మల్పూరి.పెదబాబు, పూణ్నె.శ్రీనివాస్.శితిదిలీ ఉపాధ్యక్షులు కూచిపూడి. జగన్, లీదీ.గౌస్ పాషా, బాణోత్.బలరాం నాయక్, దేవరగట్ల. ప్రసాద్, గున్న.రవి, వర్మ.నరసింహారావు,పాల్గొన్నారు.

# శంభు కృష్ణరావుకు పదవి విరమణ సన్మానం...

**రుద్రంపూర్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**



సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలోని ఏరియా స్టోర్స్ నందు మోటార్ వెహికల్ డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ సెప్టెంబర్ 30 న పదవి విరమణ పొందిన శంభు కృష్ణరావును ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థలో 33 సంవత్సరాలు సర్వీస్ పూర్తిచేసి పదవీ విరమణ పొందడం జరిగింది, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ పాల్గొని శాలువాతో సత్కరించడం జరిగింది, వక్తలు మాట్లాడుతూ... శంభు కృష్ణారావు కొత్తగూడెం స్టోర్స్ నుండి సత్తుపల్లి వరకు మ్యాగజిన్ వెహికల్ నడిపి తోటి వారితో అధికారులతో మమేకమై మంచితనానికి మారు పేరుగా విధులు నిర్వహిస్తూ పదవి విరమణ చేయడం జరిగింది, వారు ఎంతో అన్యోన్యంగా ఉద్యోగులతో కలిసిమెలిసి ఉండి, డిపార్ట్మెంట్ లో ఎవరికీ ఏ సాయం కావాలన్నా ముందుం డి వారు సహాయ సహకారాలు అందించే వారు, వారు రిటైర్డ్!! అయినా సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి!! శేష జీవితం గడపాలని ఐఎన్టియుసి యూనియన్ ద్వారా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ భీముడు, బ్రాంచ్ సెక్రటరీ సెంట్రల్ మెంబర్స్, ఫిట్ కార్యదర్శి కె. నటరాజ్, నాగుల శంకర్, కే నాగేశ్వరరావు, రామకృష్ణ, రాజమహమ్మద్, స్టోర్స్ ఉద్యోగులు,నాయకులు కార్యకర్తలు మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## మాజీ శాసనసభ్యులు.... రేగా

ఆళ్లపల్లి 06 అక్టోబర్ (ప్రభాతవార్త):

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం మర్కోడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని ప్రజలను దగా చేస్తూ ప్రభుత్వం ఏర్పాటైన రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న పథకాలు ఆడబిడ్డలకు 2500 పెళ్లి చేస్తే తులం బంగారం ఇక ఏకంగా గ్యాస్ మొద్దుకి 500 రూపాయలు రైతు బంధు రైతు బీమా ఇంకా చెప్పుకోవాలంటే ఎన్నెన్నో పథకాలకు ఎగనామం పెట్టి గ్రామపంచాయతీ సర్పంచుల ఎన్నికలు పెట్టకుండా జడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలకు ఏర్పాటు చేసి ముందుకు వెళ్తే ఈ ఎన్నికలలో ఎదురుదెబ్బ తగులుతుందని తెలియదు ప్రజలందరూ గమనిస్తూనే ఉన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు బంధు ప్రతి ఇంట్లో 50,000 నుండి లక్ష రూపాయలు వరకు వచ్చేవి అని ఆ పైసలతోనే రైతులు ట్రాక్టర్లు కొనేవారని వ్యవసాయానికి పెట్టుబడులు పెట్టుకునే వారని రైతుబంధు పైసలు రాగానే అవి కిస్తీ రూపంలో కట్టేవారని రైతుబంధు వల్ల రైతులకు ఎంతో ఉపయోగపరం అయినదని రైతు సనిపోతే రైతు బీమా వచ్చేదని కానీ ఇప్పుడు అవి ఏమీ లేవు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా ఎగనామా పెట్టింది అది గుర్తుపెట్టుకోవాల్సిన అవసరం ప్రజలందరికీ ఉన్నదని ఏ ప్రభుత్వం ఏమేమి పనులు చేస్తుందో గమనించాలని వారు వారన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ఎన్నికలలో బీఆర్ఎస్ విజయం సాధించాలని ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అని వారన్నారు. స్థానిక ఎన్నికలలో ప్రతి గడపగడపకు కార్యకర్తలు పార్టీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఈ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెప్పాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి కోపరేటివ్ చైర్మన్ గోగ్గల రామయ్య బీఆర్ఎస్ అధ్యక్షుడు పాయం నరసింహారావు పొదిల రాము శంకర్ బాబు వెంకటకృష్ణ ఆదామ్ తదితరులు పాల్గొన్నారు



# అమ్మ దయ ఉంటే అంతా శుభమే జరుగుతుంది

## రాష్ట్ర మార్క్ మాజీ డైరెక్టర్ కొత్వాల

### బొల్లేరు గూడెంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల

పాల్వంచ టౌన్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

అమ్మ దయ ఉంటే అంతా శుభం జరుగుతుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని బొల్లేరుగూడెం భద్రకాళి యూత్ ఆధ్వర్యంలోని నిర్వహించిన శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అన్నదానం కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు మనందరికీ కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవాల నిర్వాహకులు పత్యం సురేష్,సింగారపు రమేష్,సత్తెనపల్లి శ్రీనాథ్,ఇమ్మడి సాయికుమార్ (బ్రదర్),బాడిషా శంకర్రావు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ధర్మసోత్ ఉపేందర్ నాయక్,శనగ రామచందర్,అశ్విన్,సమ్మిడి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

# మండల జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం

రుద్రంపూర్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

స్థానిక ప్రశాంతి నగర్ గ్రామపంచాయతీలో చుంచుపల్లి మండల నాయకులు బోదాసు కనకరాజు ఆధ్వర్యంలో మండల జడ్పిటిసి,ఎంపిటిసి,సర్పంచ్ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం



జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జడ్పీ చైర్పర్సన్ కంచర్ల చంద్రశేఖర రావు, ఐ ఎన్ టి సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ రజాక్ పాల్గొని మండలంలోని గ్రామపంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో చుంచుపల్లి మండల నాయకులు రాయల శాంతయ్య,కూన్సత్ కిషన్,పల్లెపు వెంకన్న,మొగిలి శెట్టి నాగేశ్వరావు, కృష్ణారావు మాజీ ఉపసర్పంచ్, తాటి వెంకటేశ్వర్లు,హలవత్ రుక్మిణి,కుంచెం వెంకటేష్, పల్లి ప్రణయ్,గాంధీ, గణేష్, బానోత్ బుచ్చి, సొప్పరి సుధాకర్,గన్నేర్ల రాకేష్,మడికంటి మణికంఠ మరియు ప్రశాంతి నగర్,3 ఇంక్లైన్, 4ఇంక్లైన్,పెనుబల్లి, గ్రామపంచాయతీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి పై ప్రజా పరిషత్ కార్యాలయంలో సమావేశం

## ఎంసిసి నియమ నిబంధనలు,ఎన్నికల షెడ్యూల్ తదితర అంశాలను వివరించిన ఎంపీడీవో మహాలక్ష్మి

అన్నపురెడ్డిపల్లి,అక్టోబర్ 06(ప్రభాతవార్త):

రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తమైంది. దీనిలో భాగంగా అన్నపురెడ్డిపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నియమావళి పై ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి అధ్యక్షతన సోమవారం సమావేశం జరిగింది. ఎంపీడీవో మహాలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఆరు ఎంపీటీసీ, ఒక జడ్పిటిసి,పది గ్రామపంచాయతీల సర్పంచుల స్థానాలకు ముగ్గురు రిటర్నింగ్ అధికా రులు(ఆర్ఓ) ఉంటారని. ఎంపీటీసీ,జెడ్పిటిసి కి పోటీ చేయు అభ్యర్థులు నామినేషన్ల స్వీకరణ స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోనే జరుగుతుందన్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయు ప్రక్రియతో పాటు నామినేషన్ షెడ్యూల్,రిజర్వేషన్,నామినేషన్ ఫీజు,ఉపసం హరణ,ప్రచార అనుమతులు,మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(ఎంసిసి)నియమ నిబంధనలు,చట్టపరమైన చర్యలు అంశాలను సువివరంగా తెలియజేశారు.ఎన్నికల ప్రచారంలో ఎంపీటీసీ అభ్యర్థి 2 లక్షలు 50 వేలు రూపా యలు.జడ్పిటిసి కి పోటీ చేయు అభ్యర్థి 4 లక్షలు రూపాయలు,సర్పంచ్ కు పోటీ చేయు అభ్యర్థి 1 లక్ష 50 వేలు రూపాయలు, వార్డు నెంబర్లు 30 వేలు రూపాయలు వరకు మాత్రమే ఖర్చు చేయడానికి ఉంటుందని స్పష్టం చేశారు.ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం రెండో విడతలో అన్నపురెడ్డిపల్లి మండలంలో ఎన్నికలు నిర్వహించబడతాయన్నారు.సమావేశంలో తహశీల్దార్ జగదీశ్వరి ,ఎంపిఒ షబ్బా, సీనియర్ అసిస్టెంట్ సావిత్రి,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.



# ఎస్ ఎస్ టీ , ఎఫ్ ఎస్ టీ, టీ ఓ టీ బృందాలకు శిక్షణ కార్యక్రమం పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్

కొత్తగూడెం, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

ఎంపీటీసీ మరియు జెడ్పిటిసి రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు సోమవారం ఆనందఖని స్కూల్ నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎన్నికల అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్ పాల్గొని కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణకు ముఖ్యమైన సూచనలు తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ఉద్యోగులు ఎన్నికల కమిషనర్ నియామ నిబంధనలను అనుసరించి మాత్రమే విధులు నిర్వహించాలని ఎన్నికల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. టీ ఓ టీ 52. ఎఫ్ ఎస్ 57, ఎస్ ఎస్ టీ 38 హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమం నోడల్ ఆఫీసర్ మరియు జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, సాయికృష్ణ శిక్షకు హాజరైన 52 మంది టీ ఓ టీలు, 57మంది ఎఫ్ ఎస్ టీలకు, 38 మంది ఎస్ ఎస్ టీలకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ ) శ్రీమతి విద్యా చందన, జిల్లా అదనపు



ఎన్నికల అధికారి ( ఎంపీటీసీ /జడ్పిటీసీ ), జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీమతి బి.నాగలక్ష్మి , ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి శ్రీ కె. చంద్రశేఖర్ , మాస్టర్ ట్రైనీస్ సాయికృష్ణ పాల్గొన్నారు .

# భారత ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడికి బార్ ఖండన...

కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

భారత సర్వోన్నత న్యాయస్థానం ప్రధాన న్యాయమూర్తి గారిపై నేడు జరిగిన దాడిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుంది.జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ ,,"భారత ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన ఈ అమానుష దాడి ఒక వ్యక్తిపై జరిగినదే కాకుండా, ఇది మొత్తం న్యాయవ్యవస్థపై, న్యాయ స్వాతంత్రంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని మేము ఘోషిస్తున్నాము. ఈ దుశ్చర్య న్యాయ వృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి, న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీణింపజేయడానికి చేసిన ఒక కుతంత్రంగా భావిస్తున్నాము" అన్నారు. అదే విధంగా, ఈ ఘటనకు నిరసనగా మంగళవారం నాడు జిల్లా బార్ అసోసియేషన్ న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించాలని కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ గారు మరోసారి స్పష్టం చేస్తూ…"న్యాయమూర్తులపై దాడి అంటే, న్యాయం, రాజ్యాంగం, ప్రజాస్వామ్యం పై దాడి. న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటం న్యాయవాదులుగా మన బాధ్యత, మన కర్తవ్యం. న్యాయవృత్తి గౌరవ రక్షణలో మనమందరం ఏకతాటిపై నిలబడి పోరాడాలి" అని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బార్ ఉపాధ్యక్షులు జె. గోపీకృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణ, అడపాల పార్వతి తదితరులు పాల్గొని తీవ్రంగా ఖండించారు.

# డిప్యూటీ డైరెక్టర్ కి సన్మానం...

పాల్వంచ టౌన్, అక్టోబర్ 6 (ప్రభాతవార్త):

భద్రాచలం ఐ టి డి ఏ లో నూతన డిప్యూటీ డైరెక్టర్ అశోక్ బాబు ని టి టీ ఎస్ ఎఫ్ తెలంగాణ ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు.. మంగీలాల్ నాయక్ సన్మానం చేయడం జరిగింది.. గతంలో ఏ టీ డబ్ల్యూ ఓ గా పని చేసారు. సోమవారం చాలా పెద్ద బాధ్యత నిర్వహించడం సంతోషం గా ఉందని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్నా సమస్య లపై స్పందించి సమస్య పరిష్కారం చేయాలని అన్నారు.. ఈ కార్యక్రమం లో టీ టీ ఎస్ ఎఫ్ జిల్లా ముఖ్య నాయకులు. భూక్యా ప్రసాద్ నాయక్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ అబద్ధాల హామీలను ప్రజల్లో బలంగా తీసుకువెళ్లాలి

**- స్థానిక సంస్థల ఎన్నికలపై బిఆర్ఎస్ వ్యూహాత్మక దృష్టి**
**-బాకీ కార్డులు పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత**
**- మోసపూరిత హామీలు అంటూ మాజీ జెడ్పీ చైర్మన్ మండిపాటు**

ముదిగొండ, ప్రభాతవార్త అక్టోబర్ 6:

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్తల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగల్ కమల్ రాజ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అబద్ధాల హామీలను ప్రజల్లో బహి ర్గతం చేయా ల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు."ప్రజలకు ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభు త్వం నెరవేర్చలేదు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ ఇస్తానని నమ్మించి మోసం చేసిందని, మహిళలకు 2500, కళ్యాణ లక్ష్మి క్రింద ఆడపడుచులకు తులం బంగారం, నిరుద్యోగ భృతి ఇవన్నీ మాటల్లోనే మిగిలిపోయాయి. ఈ అబద్ధాల రాజకీయాన్ని ప్రజల్లో బలంగా ప్రచారం చేయాలి," అని కమల్ రాజ్ అన్నారు. "కాంగ్రెస్ వైఫల్యాలు బిఆర్ఎస్ బలానికి మార్గం చూపుతున్నాయి. ప్రజల్లో అసంతృప్తిని మనం సానుకూల శక్తిగా మలచుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల నుండి అసెంబ్లీ ఎన్నికల వరకు ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై, కాంగ్రెస్‌ను ప్రజా వ్యతిరేక పార్టీగా నిలబెట్టేలా కృషి చేయాలి" అని పిలుపునిచ్చారు.రానున్న సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో విజయాన్ని సాధించడానికి వ్యూహాత్మక ప్రణాళికలు సిద్ధం చేశారు. గ్రామస్థాయిలో బూత్ వారీ కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలపై అవగాహన సదస్సులు, చర్చా వేదికలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, పోట్ల వెంకటప్రసాద్, పచ్చ సీతారామయ్య, గడ్డం వెంకట్, బంక మల్లయ్య మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం

**- సువర్ణాపురంలో 5 ట్రాక్టర్లు సీజ్ చేసిన పోలీసులు**
**- అక్రమ రవాణాలనుపేక్షించేది లేదు**
**- పది రోజుల్లో 30 అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లను సీజ్ చేసిన సీఐ మురళి**

ముదిగొండ ప్రభాతవార్త:

ఇసుక అక్రమ రవాణాపై ముదిగొండ పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తున్నారు. సీఐ మురళి ఆదేశాల మేరకు పెద్దమండవ, గంధసిరి, మున్నేరు ప్రాంతాల నుంచి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను సువర్ణాపురం వద్ద పోలీసులు అడ్డుకొని సీజ్ చేశారు. సంబంధిత ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. సీఐ మురళి మాట్లాడుతూ "అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేపట్టేవారిని ఎవ్వరినీ ఉపేక్షించము. ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఇసుక రవాణా చేసే వాహనాలకు సరైన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుంటే అవి సీజ్ చేయబడతాయి," అని హెచ్చరించారు. అలాగే, పెద్దమండవ, గంధసిరి, మున్నేరు ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాలో పాల్గొని వివాదాలకు కారణమవుతున్న వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.సీఐ మురళి వివరాల ప్రకారం, గత పది రోజులలోనే ముదిగొండ మండల పరిధిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 30 ట్రాక్టర్లను పట్టుకుని కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.మండలంలో ఎలాంటి అక్రమ రవాణా జరిగినా ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ మురళి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ప్రజల సహకారంతోనే








# బ్రెస్ట్ క్యాన్సర్ పై మహిళలకు అవగాహన

మధిర అక్టోబర్ 6 ప్రభాతవార్త

మహిళలకు వచ్చే రొమ్ము సంబంధ క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వైద్య అధికారి పృధ్వి నాయక్ కోరారు. సోమవారం పీహెచ్ సీ దెందుకూరు ఆధ్వర్యంలో మధిర 2సబ్ సెంటర్ ఎస్సి కాలనీ నందు మహిళలను సంపూర్ణముగా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన సదస్సును ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు పృథ్వీ, జాహన్వి వివరించి బెస్ట్ క్యాన్సర్ గురించి రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి దాని లక్షణాలు గుర్తించాలి అంటే రొమ్ము చుట్టూగడ్డలు వుంటే ప్రత్యేక వైద్యుల సలహా మేరకు మమ్మో గ్రాఫీ ద్వారా తెలుసు కోవచ్చని తెలిపారు.అదే విధంగా ఆహారం అలవాట్లు మార్చు కోవాలని సూచించారు.మిగతా శరీరం లో వివిధ భాగాలకు వచ్చే క్యాన్సర్ పై వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వి వెంకటేశ్వర్లుహెల్త్ సూపర్ వైజర్స్ సుబ్బలక్ష్మి ్మ, లంకా కొండ య్య ఎఎన్ఎమ్ వి విజయ్ కుమారి ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.




# రైలు కింద పడి వ్యక్తి మృతి

బోనకల్, ప్రభాతవార్త :

రైలు కిందపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని బోనకల్ రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం చోటు చేసుకుంది. బోనకల్ మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామానికి చెందిన గండమాల సారథి (34) గా గుర్తించారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు పార్థసారథి కొంతకాలంగా తన భార్యతో మనస్పర్థలు, అనారోగ్య సమస్యల కారణంగా ఏదో గుర్తుతెలియని రైలు బండి కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ రూమ్ నకు తరలించుటకు అన్నం సేవా ట్రస్ట్ అధినేత అన్నం శ్రీనివాసరావు కి సమాచారం ఇవ్వగా వారు ,వారి బృందంతో వాహనము తీసుకొని వచ్చి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఖమ్మం రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే శ్రీనివాసరావు తెలిపారు.

# దైవదర్శనానికి వెళ్లి వస్తున్న కుటుంబంపై దౌర్జన్యం

**ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించిన వైనం**

చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 6 :

దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న కుటుంబం పై తాగిన మైకంలో దౌర్జన్యానికి పాల్పడిన వ్యక్తుల పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై వీరేందర్ తెలిపారు . ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామానికి చెందిన పసుపులేటి కవిత వారి కుటుంబ సభ్యులు నిన్న పెనుగంచిపోలు దైవదర్శనానికి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి సాయంత్రం బయలుదేరి వస్తుండగా పాతర్లపాడు గ్రామానికి చెందిన దిలీప్ ,శ్యామ్ ఇంకా కొంతమంది వ్యక్తులు కలిసి తాగిన మైకంలో వారి కారు వెంట వస్తూ నాగులవంచ దగ్గరికి రాగానే వారిని ఆపి తాగిన మైకంలో వారిని బూతులు తిట్టుకుంటూ మహిళలపై దౌర్జన్యం చేసినందుకు గాను పై వ్యక్తుల పైన కేసు నమోదు చేయటం జరిగిందన్నారు ఆకతాయిలు అరాచకాలు సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు .



# నూతన గృహప్రవేశానికి హాజరై ఆశీర్వదించిన దయానంద్

పెనుబల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త

పెనుబల్లి మండలం, బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన గుంజా అప్పారావు ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ హాజరై ఆశీర్వదించారు. అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబం మాట్లాడుతూ మా లాంటి ఇల్లు లేని కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి కి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల కి ముఖ్యంగా మా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఎఎంసి వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, సత్తుపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాఠశాల ప్రాంగణంలో చెట్టుపై పిడుగు

**విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**

ముదిగొండ ప్రభాతవార్త



మండల పరిధిలోని వనంవారి కిష్టాపురం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా వర్షం కురవడంతో పాఠశాల ప్రాంగణంలోని గిన్నెపండు చెట్టుపై భారీ శబ్దంతో పిడుగు పడింది. దీంతో చెట్టు నిలువుగా చీలిపోయింది. ఈ ఘటనతో అక్కడున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు ఒక్కసారిగా భయాందోళనకు గురై కేకలు వేశారు. అదృష్టవశాత్తూ ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. సంఘటనతో గ్రామస్థులు కూడా ఉత్కంఠకు గురైనప్పటికీ, ప్రమాదం తప్పడంతో ఊపిరి పీల్చుకున్నారు. స్థానికులు "చెట్టు పక్కనే విద్యార్థులు తరచూ ఆడుకునే ప్రదేశం ఉంది.. కొద్ది సెకన్ల తేడాతో పెద్ద ప్రమాదం తప్పింది" అని తెలిపారు.

# అంచలంచెలుగా ఎదిగిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి

**-హైదరాబాదులోని స్వగృహంలో గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూత**

**-మంత్రి గడ్డం వివేక్, మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు**

**-నేడు వెంగన్నపాలెంలో అంత్యక్రియలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :**

మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సబ్బతి విష్ణుమూర్తి హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఐఏఎస్ క్వార్టర్స్ లోని తన నివాసంలో గుండెపోటుతో ఆదివారం రాత్రి ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన ఇంట్లో ఉన్న సమయంలోనే ఒక్కసారిగా అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో అంచెలంచెలుగా ఎదుగుతూ, వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రజల భద్రత కోసం అనునిత్యం కృషిచేసిన అధికారిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తలపై ఉన్న మూడు సింహాలే తన దైవంగా భావించి నిరంతరం ప్రజాసేవ చేశారని జనం కొనియాడుతున్నారు. సహచరులు సైతం పోలీస్ డిపార్ట్మెంట్ లో ఆయన సేవలు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఎసిపి విష్ణుమూర్తి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వార్త పోలీస్ శాఖలో సైతం విషాదాన్ని నింపింది. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం బంజారాహిల్స్ లోని విష్ణుమూర్తి నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని వెంగన్నపాలెం స్వగ్రామంలో పోలీసు లాంఛనాలతో ఎసిపి విష్ణుమూర్తి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన 1991 బ్యాచ్ సబ్బతి విష్ణుమూర్తి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్నారు.



1992 నుండి కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, జి ల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు. ఆయన పనిచేసిన ప్రతి చోట నేరాలను అరికట్టేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించేవారనే పేరుంది. ఆయన సిఐగా పదోన్నతి పొందిన తరువాత వరంగల్ జిల్లాలో పనిచేస్తూ, ఎస్పిఎఫ్ డిఎస్పిగా పదోన్నతి పొందారు. ఈయన రాష్ట్ర ఎస్సి, ఎస్టీ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకునిగా, జాతీయ అధ్యక్షునిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఏసిపి విష్ణుమూర్తి ఆకస్మిక మరణాన్ని స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు తట్టుకోలేకపోతున్నారు.






# గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఆనందదాయకం

**-ఎకనామిక్ అఫైర్స్ న్యూఢిల్లీ కేంద్ర ప్రభరి ఆఫీసర్ సల్మాన్ ఆరోగ్యరాజ్**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

అత్యధిక శాతం గిరిజనులు నివసించే ఈ జిల్లాలో గిరిజన గ్రామాలలో గిరిజన కుటుంబాలకు, విద్యార్థినీ విద్యార్థులకు, యువతి యువకులకు కల్పిస్తున్న వివిధ సదుపాయాలు మరియు సాంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు పాటిస్తూ కలిసికట్టుగా ఉండి అభివృద్ధిదిశగా అడుగులు వేస్తూ అభివృద్ధి పథంలో నడుస్తున్న గిరిజనుల యొక్క అభివృద్ధి పలాలను పరిశీలించడానికి వచ్చి గ్రామాలను తిరిగి గిరిజనులకు కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి వారి ద్వారానే అడిగి తెలుసుకున్నానని గిరిజనులు అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ఆనందదాయకమని ఎకనామిక్ అఫైర్స్ న్యూఢిల్లీ కేంద్ర ప్రభరి ఆఫీసర్ సల్మాన్ ఆరోగ్యరాజ్ అన్నారు.సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మరియు భద్రాచలం ఐటిడిఏ ద్వారా గిరిజనులకు అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి పథకాలు సంక్షేమ పథకాల పరిశీలనలో భాగంగా మరియు



ట్రైబల్ మ్యూజియంను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మ్రిణాలి శ్రేష్టతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనీ ఆదివాసి గ్రామీణ ప్రాంతాలలో గిరిజనులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందే విధంగా వారికి సూచనలు ఇచ్చి వారు ఆర్థికంగా నిలదొక్కుకునే గిరిజనులకు ఆదాయ మార్గాలకు సంబంధించిన అంశాలు, నాయకపోడు గిరిజనుల సాంప్రదాయ బొమ్మల తయారీ కేంద్రం, గిరిజనులకు అందిస్తున్న వైద్య సేవలు, గిరిజన విద్యార్థులకు చదువుతోపాటు అందిస్తున్న సౌకర్యాలు, గిరిజన రైతులు ఏర్పాటుచేసిన వెదురు మరియు మునగ చెట్ల పెంపకం ప్లాంటేషన్, చేపల చెరువు పరిశీలించి భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియమును సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు నేటితరం యువతీ యువకులకు తెలిసే విధంగా మ్యూజియం రూపకల్పన చేసి పాత తరం వస్తువులు ఆభరణాలు మరియు వారి జీవన విధానాల పెయింటింగ్ చిత్రాలను కళ్ళకు కట్టినట్లు అమర్చడం చాలా బాగుందని, అందుకు ఐటీడీఏ పీవోను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు. అలాగే గిరిజనుల జీవిత చరిత్ర మరియు మ్యూజియంలో పొందుపరిచిన ప్రతి కళాఖండాలను సందర్శకులకు తెలిసే విధంగా తెలుగులో బోర్డులు రాయించడం చాలా బాగుందని అన్నారు. అనంతరం ట్రైబల్ మ్యూజియం సంబంధించిన మెమొంటోను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఐఏఎస్ డిప్యూటీ కలెక్టర్లు మురళి, సాయి కృష్ణ, ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, మ్యూజియం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ట్రైబల్ మ్యూజియం రూపకల్పన అద్భుతం

**-మేడారంలో కూడా ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం**

**-ఏటూర్ నాగారం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ వసంతరావు**

**భద్రాచలం,ప్రభాతవార్త :**

గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు కట్టుబాట్లకు సంబంధించిన పెయింటింగ్ చిత్రాలు ఆభరణాలు మరియు పాతకాలపు వస్తువులు ట్రైబల్ మ్యూజియంలో పొందుపరిచినవి, చాలా అద్భుతంగా ఉన్నాయని, ఈ మ్యూజియం తరహాలోనే గిరిజన సంస్కృతి గురించి సమ్మక్క సారక్క వన దేవతలు కొలువై యున్న మేడారంలో మ్యూజియం ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నామని ఏటూర్ నాగారం ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ వసం తరావు అన్నారు.సోమవారం భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఏటూరునాగారం ఐటీడీఏ పిఓ చిత్రా మిశ్రా ఆదేశాల మేరకు ఈ మ్యూజియంను సందర్శించి పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ అంతరించిపోతున్న ఆదివాసి సాంస్కృతి సాంప్రదాయాలు నేటితరం గిరిజన యువతి యువకులకు మరియు విద్యార్థిని విద్యార్థులకు తెలిసే విధంగా పాతకాలపు వస్తువులు సేకరించి మ్యూజియంలో పొందుపరచడం మరియు వాటి చరిత్ర ప్రదర్శించడం చాలా బాగున్నాయని, అలాగే పాతకాల ఇండ్లు, క్రీడా ప్రాంగణం ఇక్కడ రూపొందించిన అన్ని కళాఖండాలకు సంబంధించిన పూర్తిస్థాయి సమాచారము ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజు ద్వారా తెలుసుకున్నామని, మ్యూజియమునకు సంబంధించిన పూర్తి నివేదికలు రూపొందించి ఏటూర్ నాగారం పిఓ కి సమర్పించి మేడారం సమ్మక్క సారక్క ప్రాంగణంలో ఏటూరు నాగారం మరియు ములుగు జిల్లాకు సంబంధించిన పూర్తి ట్రైబల్ కల్చర్ ను మ్యూజియంలో పొందుపరిచి గిరిజన కల్చర్ను ఖండంతరాలకు వ్యాపించే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూర్ నాగారం ఐటీడీఏ పరిపాలన అధికారి రాజ్ కుమార్, ఎస్ ఓ సురేష్, ఏఈ ప్రసాద్, డిఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బంధాల బలోపేతానికి అలయ్..బలయ్

**:ఎస్.జె.కె.అహ్మద్..**

**పాల్వంచ టౌన్ ,ప్రభాతవార్త, అక్టోబర్ 6:**



ప్రజలంతా కలిసి మెలిసి ఉండే విధంగా, హిందూ-ముస్లింల మధ్య సోదరభావం పెంపొందించే వేడుక "అలయ్..బలయ్" అని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ అన్నారు.గ్యార్వి షరీఫ్ సందర్భంగా ఎస్.జె.కె.అహ్మద్ ఇంట ప్రతి ఏటా అలయ్-బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో ఘనంగా గ్యార్వి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గంలో నడుచుకోవాలన్నారు.తమ పొరుగువారి పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని అన్నారు. ప్రజలంతా ప్రేమ, శాంతి, స్నేహపూర్వకంగా ఉండి మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. మత సామరస్యం, శాంతి కొరకు పాటుపడాలని కోరారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో కళాకారులు పమ్మి రవి, మందపాక విజయ్, షేక్ ఖాసిం, గాంధీ, నంది అవార్డు గ్రహీత రోషయ్య చౌదరి తమ పాటలతో అందరిని అలరించగా, యువతీ యువకులు సంతోషంగా ఆడి పాడుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి, పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్, పాండురంగాపురం పోస్ట్ ఆఫీస్ పోస్ట్ మాస్టర్ బండి ఎల్లారావు, సయ్యద్ అక్బర్, సయ్యద్ నుమాన్, అంజద్, మస్తాన్ ఖురేషి, ఇబ్రహీం, జిల్లేపల్లి స్టాలిన్, యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు భార్గవ్ సాయి, కొమ్రరాజు రాజు విజయ్, రసూల్, కొప్పుల సీతారాములు, వేలాద్రి, చిమ్మి నాయుడు, రమణ, సంతోష్, జిల్లేపల్లి అభిషేక్, హరి సాయిరాం, సమరసింహారెడ్డి, సాయి తేజ, అనిల్, మహిళలు సయ్యద్ నూర్జహాన్ పర్వీన్, జి.రమణమ్మ, సక్కుబాయి, హబీబ్ జాన్, ఆసియా, చాంద్ బి, నూర్జహాన్, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.



# న్యాయమూర్తి పై దాడి హేయమైన చర్య..

**న్యాయమూర్తిపై దాడి పట్ల ఖండన**

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

**కొత్తగూడెం లీగల్, ప్రభాతవార్త, అక్టోబర్ 6:**



సుప్రీం కోర్టులో ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన అమానుష దాడిని తీవ్రంగా ఖండిస్తూమని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు.సోమవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ: న్యాయవ్యవస్థ గౌరవం కోసం ప్రజలు,సామాజిక ఉద్యమ కారులు అందరూ ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.భారత సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై జరిగిన అమానుష దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని,ఇది ఒక వ్యక్తిపై జరిగిన దాడి మాత్రమే కాదు,మొత్తం న్యాయవ్యవస్థపై,న్యాయ స్వాతంత్రంపై మరియు రాజ్యాంగ విలువలపై జరిగిన ఘోర దాడి అని మేము ఖచ్చితంగా భావిస్తున్నామని,ఈ దుశ్చర్య న్యాయవృత్తి గౌరవాన్ని దెబ్బతీయడానికి,న్యాయస్వాతంత్ర్యాన్ని క్షీ ణింపజేయడానికి చేసిన కుట్రగా భావించాలని,మేము దీనిని కఠినంగా ప్రతిఘటిస్తున్నామన్నారు.న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడటం మనందరి కర్తవ్యమని ప్రజలందరూ న్యాయవ్యవస్థను విశ్వసిస్తూ ప్రజలందరూ నిరసన తెలపాలని కోరారు.న్యాయమూర్తులపై దాడి అంటే,న్యాయం,రాజ్యాంగం,ప్రజాస్వామ్యం పై దాడి.అందువల్ల,న్యాయవృత్తి గౌరవం రక్షణలో మనమందరం ఏకమై నిలుద్దామని,మతోన్మాదుల దుశ్చర్యలు నశించాలని,భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా న్యాయమూర్తిపై దాడి చేసిన న్యాయవాదిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు

**జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ**

**రిటైర్మెంట్ సిబ్బందిని ఘనంగా**

**సన్మానించిన అధికారులు**





ప్రభాతవార్త,ఖమ్మం, అక్టోబర్ 06:

ప్రజలకు నిర్విరామంగా సేవలందించిన ప్రభుత్వ సిబ్బందికి జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి అనంతరం సెప్టెంబర్ నెలలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సన్మాన కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ అభివృద్ధి శాఖ సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఎం. ఈదయ్య, వెటర్నరీ శాఖ ఆఫీస్ సబార్డినేట్ జి. సావిత్రి పదవీ విరమణ వేడుకలు ఘనంగా జరిగాయి. డిఆర్ఓ పద్మశ్రీ మాట్లాడుతూ !"పదవీ విరమణ జీవితంలో కీలక ఘట్టం. 30 సంవత్సరాలపాటు ప్రభుత్వ సేవలు అందించడం గర్వకారణం. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేసిన ప్రతి ఉద్యోగి అభినందనీయుడు" అని పేర్కొన్నారు. సహాయ బీసీ అభివృద్ధి అధికారి ఎం. ఈదయ్య మాట్లాడుతూ, "బీసీ అభివృద్ధి శాఖలో 30 ఏళ్లపాటు సేవ చేయడం గర్వకారణం. విధుల్లో సహకరించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు" తెలిపారు. అలాగే వెటర్నరీ శాఖ ఆఫీస్ సబార్డినేట్ జి. సావిత్రి మాట్లాడుతూ, "25 సంవత్సరాలపాటు శాఖలో సేవ చేయడం గౌరవకరం. అధికారుల సహకారంతో విధులు సాఫీగా సాగాయి" అన్నారు. తరువాత జిల్లా రెవెన్యూ అధికారిణి పదవీ విరమణ పొందిన వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, వెటర్నరీ అధికారులు, సిబ్బంది, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రతి దరఖాస్తుపై వేగవంతమైన**

**చర్యలు తీసుకోవాలని**

**అధికారులకు సూచనలు**



ప్రభాతవార్త,ఖమ్మం, అక్టోబర్-06:

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి దరఖాస్తులు అధికారుల వద్ద పెండింగ్‌లో ఉండకూడదని, ప్రతి సమస్యకు వెంటనే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు."ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం సమయానికి స్పందించడమే నిజమైన సేవ" అని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కలెక్టర్ చొరవ.. ప్రజల్లో నమ్మకం పెరిగిందివినోబా నవోదయ కాలనీవాసులు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం భూదాన యజ్ఞ బోర్డు ఇచ్చిన స్థలంలో నివాసాలు ఏర్పరచుకున్న పేద కుటుంబాలకు విద్యుత్, మంచినీటి సౌకర్యాల కోసం చేసిన విజ్ఞప్తిపై కలెక్టర్ స్పందిస్తూ, సంబంధిత విభాగానికి ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. మధిర మండలం ఊటుకూరు గ్రామానికి చెందిన రూతమ్మ భూమి పాస్‌బుక్ జారీ అంశంపై తహసిల్దార్‌కు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైరా మండలం బ్రాహ్మణపల్లికి చెందిన ఎం. రాధ ఇందిరమ్మ ఇంటి బిల్లు ఆలస్యం గురించి ఫిర్యాదు చేయగా, పీడీ హౌసింగ్‌కు వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారుప్రజావాణిలో స్పందనతో ముందున్న జిల్లా కలెక్టర్.. సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలువేంసూరు మండలం మర్లపాడు గ్రామానికి చెందిన భీమిరెడ్డి పుల్లారెడ్డి సంచార జాతి కుటుంబాల సమస్యలపై దృష్టి సారించిన కలెక్టర్, విద్యుత్, డ్రైనేజీ, గృహాల మంజూరుపై పంచాయతీ రాజ్ ఏఈకు రాస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సత్తుపల్లి మండలం నాగమణి ఒంటరి పెన్షన్ మంజూరు అభ్యర్థనపై ఎంపీడీఓకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని పరిష్కరించేందుకు కలెక్టర్ తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి.

# 'యంగ్ ఇండియా' ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లు జిల్లాకు గౌరవం తెచ్చేలా ఉండాలి

**యంగ్ ఇండియా**

**నిర్మాణాలపై కలెక్టర్ సమీక్ష**

**వచ్చే విద్యా సంవత్సరం నాటికి**

**పనులు పూర్తి చేయాలి**

**అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే**

**విద్యార్థుల తయారీ లక్ష్యం**

**కలెక్టర్ అనుదీప్**



ప్రభాతవార్త,ఖమ్మం, అక్టోబర్ 6:

పిల్లల భవిష్యత్తు కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఖమ్మం జిల్లాకు గౌరవం తెచ్చేలా ఉండాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో టీజీఇడబ్ల్యూఐడిసి సీఈ షఫీ మియాతో కలిసి కలెక్టర్ జిల్లాలో జరుగుతున్న యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణాల పురోగతిని సోమవారం సమీక్షి ంచారు. భవనాల నమూనా మ్యాప్‌లు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, "వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందుగానే అన్ని నిర్మాణ పనులు పూర్తి కావాలి. నాణ్యతా ప్రమాణాలకు ఎటువంటి రాజీ ఉండరాదు," అని స్పష్టం చేశారు. అప్రోచ్ రోడ్లు, తాగునీటి వసతి, పార్కింగ్, విద్యుదీకరణ, సబ్‌స్టేషన్, క్రీడా మైదానం, పైపులైన్, డ్రైనేజీ, వసతి గృహాలు వంటి సదుపాయాలన్నీ సమగ్రంగా అందుబాటులోకి రావాలని ఆదేశించారు."3000 మంది విద్యార్థులు, సిబ్బంది సౌకర్యవంతమైన వసతి కలిగిన ఆధునిక విద్యా వాతావరణం ఏర్పడుతుంది. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా విద్యార్థులు ప్రపంచ స్థాయిలో పోటీ పడగలరు," అని కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో పీఆర్ఎస్ఈ జి. వెంకటరెడ్డి, జిల్లా ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత, వాణిశ్రీ, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.






## తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తక ఆవిష్కరణ

**సృష్టిని కాకుండా సృష్టికర్తను పూజించాలి**

ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :



అఖిల ప్రపంచ స్తుతి ధ్యాన నిలయం మనుజ్యోతి ఆశ్రమ ఆధ్వర్యంలో శ్రీమన్నారాయణ శ్రీలహరికృష్ణ దివ్య సముఖమున ఒకే దేవుడు , ఒకే దేశము ! అనే చైతన్యం తో రూపొందించిన అమృత మంజరి అంకురం 2 "తన ప్రేమగల చేతుల నైపుణ్యం" పుస్తకమును ఆవిష్కరించారు సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ దమ్మల పాటి సుధాకర రావు , అచలగురు గీతా మందిర్ ఖమ్మం జిల్లా ప్రసిడెంట్ అచలానంద అహ్మద్ అబ్బాస్ , ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ , ఖమ్మం జిల్లా అధ్యక్షులు మరియు స్టేట్ సెక్రటరీ శ్రీ లతీఫ్ షేక్ , రిటైర్డ్ అసిస్టెంట్ ఇరిగేషన్ ఇంజనీర్శ్రీ నిత్య నిర్మలానంద డా"శ్రీ సెలువోజు చంద్రమోళి రాజయోగి , సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ట్రాఫిక్ పోలీస్ ఖమ్మం బెల్లం సత్యనారాయణ , సత్యసాయి సేవా సమితి ఖమ్మం జిల్లా కన్వీనియర్ ఆలస్యం నరసింహారావు మరియు ఇతర సాహితీ వేత్తలు ఆవిష్కరణలో పాల్గొన్నారు. రాయప్రోలు సుబ్రమణ్య శర్మ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రంథం యొక్క ముఖ్య ఉద్దేశం జాతి , కుల , మత, వర్ణ అనే విభేదాలు లేకుండా మానవ మనగడ (అందరూ) అంతా ఏకమై సృష్టిని కాకుండా సృష్టికర్తను పూజించాలి . మతము మార్చుకొనుట కాదు , మనస్సు మార్చుకొనుటయే ముఖ్యము అని అన్నారు . ఈ కార్యక్రమంలో మనుజ్యోతి ఆశ్రమ ఖమ్మం భక్త బృందం అయినటువంటి ఏం. శ్రీనివాస్ , ఎం నాగేశ్వరావు , జి రామకృష్ణ , కే శ్రీనివాస్ , కే అర్జున్ , కే హర్షిత్ , పి వెంకట్ తదితరులు పాల్గొన్నారు .

జడ్పీటీసీఎమ్ పి టి సి ఎన్నికలకు సిద్ధం కావాలి

## ఎంపీటీసీ, జడ్పిటిసి కాంగ్రెస్ ఎన్నికల ఇంచార్జ్ శెట్టి రంగారావు

రఘునాథపాలెం అక్టోబర్ 5 ప్రభాత వార్త

ఖమ్మం నియోజకవర్గం రఘునాథ పాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో రఘునాథ పాలెం మండల కన్వీనర్ వ్నాకుడోతు దీపానాయక్ గారి అధ్యక్షతన సోమవారం జెడ్పీటీసీ ఎంపీటీసీ ఎన్నికల సమావేశం జరిగింది ఈ సమావేశానికి మూడు గ్రామాల నుంచి పువ్వాడ నగర్, శివాయిగూడెం, మంచుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల ఇంఛార్జి కాంగ్రెస్ జిల్లా నాయకులు శెట్టి రంగారావు మాట్లాడుతూ.. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మనమంతా ఎన్నికలకు సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ మూడు గ్రామాల్లో ఎంపీటీసీ , జెడ్పీటీసీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు ..శివాయిగూడెం గ్రామ ఇంఛార్జి సయ్యద్ అల్తాఫ్ , పువ్వాడ ఉదయ నగర్ గ్రామ ఇంఛార్జి కమతం రామకృష్ణ మరియు కాంపాటి వెంకన్న పాల్గొన్నారు..అదే విధంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం నుంచి బి ఆర్ ఎస్ ఉప సర్పంచ్ వారితో పాటు ఒక 10 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లో శెట్టి రంగారావు , దీప్లా నాయక్ ఆధ్వర్యంలో . చేరారు .మంత్రి తుమ్మల అభివృద్ధిని చూసి ఆకర్షితులయ్యి కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యామని వారు చెప్పారు. ఈ సందర్భంగా మూడు గ్రామాలకు సంబంధించి ఒక్కొక్క గ్రామానికి ఒక వ్యక్తిని ఖరారు చేసినట్లు శెట్టి రంగారావు తెలిపారు . కందుల చిన్నప్ప , గార్లపాటి ముత్తయ్య , ప్రకాష్ లను పరిశీలనకు పంపినట్లు రంగారావు ప్రభాతవార్త కు తెలిపారు. కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు భూక్యా బాలాజీ గ, షేక్ సిద్దిక్ , రాయల మోహనరావు, రాయల శ్రీనివాసరావు ,జక్కం స్వాతి,జ్యోతి, లీల, గార్లపాటి ముత్తయ్య,గుగులోత్ బాలాజీ, బాబులాల్, బానోత్ దశరధ్ వాంకుడోత్ బాషా తది తరులు పాల్గొన్నారు

# ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకోవాలి

- స్థానిక సంస్థలో సత్తాచాటాలి
- ఏకాభిప్రాయంతో అడుగులు వేయాలి
- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు
- ఏదేళ్లుగా పనిచేసేవాళ్లకు ప్రాధాన్యత
- యువతకు అవకాశం కల్పించాలి.
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీజీఎఫ్‌డీసీ ఛైర్మన్ పొదెం వీరయ్య



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్06ః**

స్థానిక సంస్థల ఎన్నికలను ఛాలెంజ్‌గా తీసుకుని, ప్రతి ఒక్క కార్యకర్త గ్రామాల్లో క్షేత్ర స్థాయిల్లో పనిచేసి, ఎన్నికల్లో సత్తాచాటాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అందరూ ఐక్యంగా ఎన్నికలకు సిద్ధం కావాలని, స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దన్నారు. చిన్న పామునైనా పెద్ద కర్రతో కొట్టాలన్నారు. పినపాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, క్యాడర్ బలంగా ఉందన్నారు. మీ మధ్యన ఎన్ని గోడవలు ఉన్నప్పటికీ మూడు రంగుల జెండా కోసం పని చేయాలని, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఎన్నిక చేసి ముందుకు అడుగులు వేయాలన్నారు. అభ్యర్థుల గెలుపు బాధ్యత మీదే అన్నారు. అందరం సమన్వయంతో పగలు రాత్రి కష్టపడి పని చేయాలని, పార్టీ కోసం పనిచేసేవారికి గౌరవం ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జడ్పీటీసీలను, ఎంపీటీసీలతో పాటు 119 సర్పంచ్‌లను వార్డు సభ్యులను అత్యధిక మోజార్టీతో గెలిపించి సీఎం రేవంత్‌రెడ్డికి కానుకగా అందజేయాలన్నారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టీజీ ఎఫ్‌డీసీ ఛైర్మన్ పొదెం వీరయ్య మాట్లాడుతూ ఐదేళ్ల కాంగ్రెస్ పార్టీలో పనిచేసేవారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎంతో మంది కార్యకర్తలు, నాయకులు పార్టీకి కష్టకాలంలో అండగా ఉన్నారని, ఎన్నో రకాల ఇబ్బందులు పడ్డారన్నారు. వారికి మేలు జరిగేలా చూడాలన్నారు. యువతకు ప్రాధాన్యత ఖచ్చితంగా ఇవ్వాలన్నారు. పార్టీ కోసం పనిచేసేవారికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డీసీసీ, పీసీసీ సభ్యులు నాగసీతారాములు, చందా సంతోష్, చక్రవర్తి, ధర్మారావు, కోటేశ్వరరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు పసుపులేటి వీరబాబు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మహిళా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు ఏవీ ప్రసన్న, కాటబోయిన నాగేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, చందా లింగయ్యదొర, విజయ్‌గాంధీ, పీర్నాకి నవీన్, సయ్యద్ హుస్సేన్, తరుణ్‌రెడ్డి, అన్నిమండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## పెనాల్టీపై స్పష్టతనివ్వాలి

- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎంకు కాంట్రాక్టు కార్మికుల వినతి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్06 ః**



సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సంబంధించిన పెనాల్టీపై సింగరేణి యాజమాన్యం స్పష్టతనివ్వాలని కోరుతూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో సోమవారం కాంట్రాక్టు కార్మికులు మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, కొండాపురం సీఎస్‌పీ(డీజీఎం) మదన్‌నాయక్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు ఎస్డీ నాసర్‌పాష, సాదనపల్లి రవి, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, భద్రం, నగేష్, సాంబయ్య, లింగయ్య, వినోద్, కృష్ణ, కస్నా, సమ్మయ్య, వెంకటాచారి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడి విగ్రహం వద్ద శ్రమదానం

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్6**



భారత రాజ్యాంగ సృష్టికర్త, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అశ్వాపురంలో షెడ్యూల్ కులాల నాయకుల ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు.అశ్వాపురం మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం వెళ్లే రోడ్ మార్గం లో ఉన్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మొలిచినటువంటి ముళ్ళ చెట్లు పిచ్చి మొక్కలును పచ్చి గడ్డిని బ్లేడ్ ట్రాక్టర్ తో తొలగించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చుట్టూ మట్టిని చదును చేయించారు ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాల మండల నాయకులు గద్దల రామకృష్ణ మేకల అంజిబాబు షెడ్యూల్ కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అయ్యప్ప స్వామి మాలాధారణ

**ఆశ్వాపురం,ప్రభాతవార్త,అక్టోబర్6**

సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదపడుతుందని సీనియర్ పాత్రికేయులు జిల్లేపల్లి గోవర్ధన చారి గురుస్వామి తెలిపారు.గ్రామంలోని భక్తులు అయ్యప్ప మాలాధారణ స్వీకరించిన సందర్భంగా వారు మాట్లాడుతూమొండికుంట లో భక్తులకు అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీక మాసం సమీపిస్తుండటంతో ఈరోజు నుంచి నుంచి అయ్యప్ప మాల స్వీకరిస్తున్నామని,సంక్రాంతి పండుగ వరకు ఎంతో పవిత్రత.. నిష్టలతో41 రోజులపాటు కఠిన నియమాలతో మాలధారులు దీక్ష చేపడతారని,నిత్యం పూజలతోపాటు సాయంత్రం భజనలు చేస్తూ స్వామివారిని తలవటం వలన సన్మార్గంలో పయనించుటకు భక్తులకు మంచి అవకాశమన్నారు.



## తాగునీటి సమస్యపరిష్కారించిన

ఎంపీఓ

**పినపాక,ప్రభాత వార్త,అక్టోబర్ 06.**



మిషన్ భగీరథ పైప్లైన్ సమస్యతో తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న గ్రామస్తుల సమస్యపై ఎంపీఓ తక్షణమే స్పందించారు. మండల పరిధిలోని బోటుగూడెం గ్రామపంచాయతీలో తాగునీటి సమస్యను తెలుసుకున్న ఎంపీఓ వెంకటేశ్వరరావు తక్షణమే స్పందించారు.తాగునీటి సమస్యను రెండు మూడు రోజుల్లో పరిష్కరిస్తామని అయన హామీ ఇచ్చారు.ప్రస్తుతం పంచాయతీ ట్రాక్టర్లతో నీటిని అందిస్తామని ఆయన తెలియజేశారు.పంచాయతీ ట్రాక్టర్ తో తాగునీటిని సమస్య లేకుండా చూడాలని స్థానిక కార్యదర్శి ని అదేశించారు. తమ సమస్యను పరిష్కరించిన ఎంపిఓ వెంకటేశ్వరరావుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డుపై మందుబాబుల బీభత్సం

కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలింపు

**చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 6**



దైవ దర్శనానికి వెళ్లి వస్తున్న కుటుంబం పై ఇద్దరు వ్యక్తులు తాగిన మైకంలో దౌర్జన్యానికి పాల్పడటంతో కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై వీరేందర్ తెలిపారు . ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం కోయ చెలక గ్రామానికి చెందిన పసుపులేటి కవిత వారి కుటుంబ సభ్యులు నిన్న పెనుగంచిపోలు దైవదర్శనానికి వెళ్లి దర్శనం చేసుకొని తిరిగి సాయంత్రం బయలుదేరి వస్తుండగా పాతర్లపాడు గ్రామానికి చెందిన దిలీప్ ,శ్యామ్ ఇంకా కొంతమంది వ్యక్తులు కలిసి తాగిన మైకంలో వారి కారు వెంట వస్తూ నాగులవంచ దగ్గరికి రాగానే వారిని ఆపి తాగిన మైకంలో వారిని బూతులు తిట్టుకుంటూ మహిళలపై దౌర్జన్యం చేసినందుకు గాను పై వ్యక్తుల పైన కేసు నమోదు చేయటం జరిగిందన్నారు ఆకతాయిలు అరాచకాలు సృష్టిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు .

## శానిటేషన్‌పై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్06 ః**



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం రామానుజవరం గ్రామంలో విలేజ్ శానిటేషన్ హెల్త్‌అండ్‌న్యూట్రీషియన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో శానిటేషన్ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, కిషోరబాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై కూడా చర్చించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్‌బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్06 ః**

మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామంలో నూతనంగా శ్రీశ్రీనివాసా ఫ్యూయల్‌స్టేషన్(పెట్రోల్‌బంక్)ను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వినియోగదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజీల్ అందజేయాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, ఐఎఫ్‌టీయూ నాయకులు ఆర్.మధుసూదన్‌రెడ్డి, పెట్రోల్‌బంక్ నిర్వాహకులు మార్తి శ్రీనివాస్‌యాదవ్, సాయిమోహన్‌యాదవ్, పట్టణప్రముఖులు, ఆయాపార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ బాకీ కార్డును ప్రతి ఓటర్కు అందజేస్తాం

**బిఆర్ఎస్ అభ్యర్థుల గెలిపే లక్ష్యంగా పనిచేస్తా**
**: జిల్లా అధ్యక్షులు రేగా**



గుండాల, అక్టోబరు 6 ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలో భాగంగా ఆరు గ్యారెంటీ లతోపాటు 420 హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చాక హామీల అమలు పరచడంలో విఫలమైందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో పార్టీ నాయకులతో సమావేశాన్ని నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బాకీపడ్డ ఆరు గ్యారెంటీల గ్యారెంటీ కార్డును ప్రతి ఓటరుకు అందజేసి రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మాయ మాటలు చెబుతూ కాలం వెళ్ళబుచుతుందని ఆరోపించారు. గడిచిన 20 నెలలలో రెండున్నర లక్షల కోట్ల రూపాయల అప్పుచేసి ఏ అభివృద్ధి చేశారో చూపాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ పార్టీ అమలు చేసిన ఏ సంక్షేమ పథకం ప్రస్తుతం రాష్ట్రంలో అమలు చేయలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు గ్రామాల్లో తిరిగితే బాకీ పడ్డ సంక్షేమ పథకాలను ఇవ్వాలని ప్రతి ఓటరు అడగాలని అన్నారు. గతంలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పినపాక నియోజకవర్గం కోట్ల రూపాయల నిధులను తీసుకువస్తే ప్రస్తుత ఎమ్మెల్యే వాటిని రద్దు చేయించారనీ ఆరోపించారు. నియోజకవర్గంలో కొత్త నిధులను రాబట్టడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు దండుకోవడానికి చూస్తున్నారని ప్రజలు వాళ్ళ మాయమాటల్లో పడి మళ్లీ ఇబ్బందులకు గురి కావద్దని ఆయన అన్నారు. మహిళలకు యూరియా బస్తా ఇవ్వలేని ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తానని అనడం ఎంతో హాస్యాస్పదమని ఆయన అన్నారు. రానున్న ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, పార్టీ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మాజీ రైతు సమన్వ సమితి అధ్యక్షులు మోకాళ్ళ వీరస్వామి, పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం అధ్యక్షులు సయ్యద్ అజ్జు, పార్టీ సీనియర్ నాయకులు రవి, గడ్డం వీరన్న, ఏడూర్ల బుచ్చి రాములు, కుంజ నాగేశ్వరరావు, తాటి కృష్ణ, మల్లయ్య, జాడి ప్రభాకర్, కుంజ సుధాకర్, పొంబోయిన సుధాకర్, రామటంకి అనిల్, గొగ్గల రాంబాబు, శ్రీను, సుతారి సత్యం, సిహెచ్ వీరన్న, గంగాధరి ప్రమోద్, మొక్క ప్రశాంత్, గుగులోత్ వీరు, ఈసం సుధాకర్,బుఖ్య శ్రీను, జనగం లక్ష్మయ్య, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# పెన్షనర్స్ అధ్యక్షునిగా స్వామి దాస్

ఇల్లందు, అక్టోబర్ 7, ప్రభాతవార్త:



ఇల్లందు పెన్షనర్స్ యూనిట్ అధ్యక్షునిగా ముచ్చటగా మూడోసారి దాసరి స్వామి దాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని గోవింద్ సెంటర్ వద్ద ఉన్న ఆ సంఘ కార్యాలయంలో సోమవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికైన ఈ కమిటీ మూడు సంవత్సరాలు పాటు కొనసాగనుంది. సెక్రటరీగా సిహెచ్ వెంకయ్య, ఫైనాన్స్ సెక్రటరీగా సిహెచ్ రమేష్, అసోసియేట్ పిఆర్వో వి. ముత్తయ్య, వైస్ ప్రెసిడెంట్ డి.రామ్మూర్తి, వైస్ ప్రెసిడెంట్ శోభ, పబ్లిసిటీ సెక్రటరీ కృష్ణ ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ భారతి, జాయింట్ సెక్రెటరీ చారి, అసిస్టెంట్ కౌన్సిలర్ లుగా రాంబాబు, రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిపిఎస్ ను రద్దు చేయాలని, సిపిఆర్సి ని, పెండింగ్ డి ఏ లను, 398 టీచర్స్ ఇంక్రిమెంట్ ఇవ్వాలని, అన్ని ఆసుపత్రుల్లో హెల్త్ కార్డుని అమలు చేయాలని సమావేశంలో పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఈజీఆర్ వెస్లీ, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి సాదినేని పూర్ణచంద్రరావు, మాజీ ఎంఈఓ పిల్లి శ్రీనివాసరావు, మాజీ ఎంపీడీవో జాఫర్, చంద్రుగొండ యూనిట్ అధ్యక్షులు కే.సుధాకర్ రావు, కొత్తగూడెం జిల్లా యూనిట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపాల్ తదితరులు ఉన్నారు.



# ఆదివాసి ప్రాంతాలను జనరల్ రిజర్వ్ చేయటం రాజ్యాంగ విరుద్ధం

**- ఐదవ షెడ్యూల్ ప్రకారం జిల్లాలో జనరల్ చేసిన స్థానాలను రద్దు చేసి ఎస్.టి రిజర్వుడ్ చేయాలి**
**-సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ**



గుండాల, అక్టోబర్ 6 ప్రభాతవార్త

స్థానిక ఎన్నికల్లో ఏజెన్సీ ప్రాంతాలను జనరల్ రిజర్వ్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు ముక్తి సత్యం కోరం సీతారాములు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు 2025 సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేస్తూ జడ్పిటిసి స్థానాలను రిజర్వ్ చేస్తూ విడుదల చేసిన ప్రకటనలో ఆదివాసి ప్రజానీకం అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో ఆదివాసిలకు రిజర్వ్ చేయకుండా జనరల్ కేటాయించడం భారత రాజ్యాంగానికి, ఐదవ షెడ్యూల్ కు వ్యతిరేకం అన్నారు. భారత ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అడవి ఖనిజ సంపాదనను దోచి పెట్టేందుకు దేశంలో ఆదివాసిల హననం ఒకపక్క కొనసాగిస్తుంటే ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగం ఆదివాసీలకు కల్పించిన హక్కులను కాలరాస్తు ఐదవ షెడ్యూలును తుంగలో తొక్కుతుందన్నారు. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో ఉండి ఎస్టీ రిజర్వుడ్ అయి ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాల ప్రాంతాల్లోని జడ్పిటిసి స్థానాలను కాంగ్రెస్ తన రాజకీయ ఆధిపత్యం కొరకు ఎస్టీ రిజర్వుడ్ చేయకుండా జనరల్ చేసిందని ఆరోపించారు. రాజకీయ ఆధిపత్యం కొరకు ఇలా చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకం కూడా. కాంగ్రెస్ చెప్పుకునే ప్రజాస్వామ్యాన్ని కూడా వ్యతిరేకం. జిల్లాలోని గుండాల, ఆళ్లపల్లి, ఇల్లందు, టేకులపల్లి, భద్రాచలం, చర్ల , దుమ్ముగూడెం జడ్పిటిసి స్థానాలను ఎస్టియేతరగా రిజర్వ్ డ్ చేయడమనేది ఈ ప్రాంత ఆదివాసీల హక్కులను కాలరాయడమే అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ ప్రాంత ఖనిజ సంపదను అతి సులువుగా దోచుకునేందుకు చేసిన కుట్ర కూడా. తక్షణమే రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ ప్రకారం ఆదివాసి ప్రాంతాల్లోని స్థానిక సంస్థల స్థానాలను ఆదివాసీలకే రిజర్వడ్ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలోసిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గుండాల మండల కార్యదర్శి అరెం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, ఈసం కృష్ణన్న, ఈసం మంగన్న, వజ్జ ఎర్రయ్య, మానాల ఉపేందర్, గోగ్గెల శ్రీను, మోకాళ్ళ సూర్యనారాయణ, మాదాల అశోక్ , దుగ్గి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇజ్రాయిల్ దాడులను వ్యతిరేకిస్తూ సదస్సు

ఇల్లందు టౌన్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:

పాలస్థినపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను వ్యతిరేకిస్తూ, ఆ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఇల్లందులోని ఐత ఫంక్షన్ హాల్లో ఉదయం 11 గంటలకు జరగనున్న సదస్సును విజయవంతం చేయాలని ఇల్లందు పాలస్తీనా సంఘీభావ కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో నాయకులు మాట్లాడారు. పాలస్తీనా ప్రజలకు మద్దతుగా సదస్సులో విద్యార్థి, యువకులు, మత సంస్థలు, కార్మికులు, మహిళలు, మేధావులు, విద్యాసంస్థల యజమానులు, ప్రింట్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ ఆవునూరి మధు, సిపిఎం నాయకులు నబి, సిపిఐ నాయకులు భాస శ్రీనివాస్, సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు యాకుబ్ షావలి, టిడిపి నాయకులు వంశీ, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు గణేష్, న్యూ డెమోక్రసీ నాయకులు తుపాకుల నాగేశ్వరరావు, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, పి డి ఎస్ యు నాయకులు పృధ్వి, ఐ ఎఫ్ టి యు నాయకులు సారంగపాణి, మోహన్, రమేష్ తదితరులు ఉన్నారు.



# పాలస్తీనాకు మద్దతుగా నిరసన ప్రదర్శనను విజయవంతం చేయండి

టేకులపల్లి,అక్టోబర్ 6, ప్రభాతవార్త:




గాజా పై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్నా జాతి హననానికి వ్యతిరేకంగా 7న ఇల్లందు పట్టణం లో జరిగే పాలస్తీనా సంఘీభావ ప్రదర్శన ను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ యువత ను కోరారు. సోమవారం జరిగిన ముఖ్యుల సమావేశం లో ఆయన పాల్గొన్ని మాట్లాడుతు పాలస్తీనా దేశం తమ ప్రజల స్వతంత్రంగా ఏర్పాటు చేసుకున్నా పాలకులను, ఇజ్రాయిల్, అమెరికా హమాస్ ను ఉగ్రవాద సంస్థగా అభివర్ణిస్తున్నాయి. పాలస్తీనా ప్రజల సార్వభౌమత్వాని కాలరాస్తు హమస్ ను అంతం చేసి, శాంతి స్వరాజ్యన్ని స్థాపించాడం కోసమే ఈ యుద్ధం అని ఇజ్రాయిల్ తిర్మానిస్తుంది. పాలస్తీనా అథారిటీ, మాస్ లాంటి ఉగ్రవాద సంస్థ ప్రమేయం లేని శాంతియుత పరిపాలాన ను అందిస్తామన్న ఇజ్రాయిల్ చర్యలను అని దేశాలు తప్పు పడుతున్నాయి. భద్రత మండలి లో అమెరికా తీరును, నేతన్యాహు నిర్ణయాన్ని సభ్యదేశాలు వ్యతిరేకిస్తున్నాయి. అయినా ఇజ్రాయిల్, అమెరికా అండతో దాడులు కొనసాగిస్తుంది. ఇప్పటికైనా గాజా ప్రజలపై దాడులు ఆపి వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గాజా ను విడిచిపెట్టి వెళ్లాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు కొడేం. రవి, తోటకూరి. సతీష్, సమ్మయ్య, జార్జి, రామ, గవాస్కర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాల్లో హెల్త్ క్యాంపులు

టేకులపల్లి, అక్టోబర్ 6, ప్రభాత వార్త:

సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో మండలంలోని మారుమూల గ్రామాలు రామచంద్రుని పేట, సింగ్యతండా,గంగారాం, తడకలపూడి,సంపత్ నగర్ లలో హెల్త్ నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంపులో మలేరియా, డెంగ్యూ,షుగర్, బిపి,టెస్టులు జరిపారు,శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టారు. జ్వరంతో బాధపడుతున్న వారికీ కావలసిన మందులు సరఫరా చేసారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మల్టీ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ రుక్సానా,ధరణి, అమూల్య వీరభద్రమ్మ , లక్ష్మీ మ్రబాయి , ఆశ కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

# చెరువులో పడి విద్యార్థిని మృతి

టేకులపల్లి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం చుక్కల బోడు పంచాయతీలోని జేత్య తండాకు చెందిన విద్యార్థిని ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం లకావత్ వర్షిత(13) తండ్రి మంగీలాల్ తల్లి జ్యోతి ఆశా వర్కర్ కుమార్తె గ్రామా సమీపంలోని తెల్లవాగు చెరువు వద్ద సరదాగా ఆడుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందింది. వర్షిత బూర్గంపాడు ఆశ్రమ పాఠశాల 9వ తరగతి చదువుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. చిన్నారి మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.టేకులపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## క్రీడాకారులకు అభినందన

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :**
దసరా ఉత్సవాల సందర్భంగా దమ్మపేట మండలం రా సూరిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం, పశ్చిమగోదావరి జిల్లా వాలీబాల్



టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో పార్కుల గండి యూత్ మూడో స్థానం సాధించింది. ఈ సందర్భంగా క్రీడాకారులను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు,మాజీ సర్పంచ్ కొరస సాగర్, పంచాయితీ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక దారుణ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచే ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతి పోటీలోనూ గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమస్యలపై ఎంపీ రఘురామరెడ్డికి వినతి

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :**
జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక ప్రతినిధులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి ని



మర్యాదపూర్వకంగా కలిశారు.క్రైస్తవ సమాజం, సేవకులు, విశ్వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఎంపీకి వినతిపత్రం సమర్పించారు.ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఎంపీని కోరారు. దీనిపై ఎంపీ రఘురామరెడ్డి సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో, జాతీయ ఆదివాసీ పాస్టర్స్ ఐక్య వేదిక సెక్రటరీ మడివి ఎలీషా, జాతీయ కమిటీ సలహాదారులు బిజ్జా రవిబాబు, పీటర్ సింగయ్యా, జాన్ మార్క్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కుర్సం దైవ ప్రసాద్, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు డేవిడ్సన్, కొత్తగూడెం నియోజకవర్గ అధ్యక్షులు వజ్జ పూర్ణచందర్ రావు, అశ్వారావుపేట నియోజకవర్గ అధ్యక్షులు కొమరం యేసురత్నం, దమ్మపేట అధ్యక్షులు తామ జోసెఫ్, సెక్రటరీ కాక రమేష్ జాషువా, జాన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం అందుకున్న సిద్ధాంతపు సాత్విక్

**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట పట్టణానికి చెందిన సిద్ధాంతపు సాత్విక్ సాయి కుమార చార్యులు రాష్ట్రస్థాయి ప్రతిభా పురస్కారం అందుకున్నాడు. విశ్వజ్యోతి సంక్షేమ సంఘం, లాలాపేట, సికింద్రాబాద్ వారు ప్రతీ ఏటా విశ్వకర్మ బిడ్డలకు అందించే విద్యాజ్యోతి ప్రతిభా పురస్కారానికి సాత్విక్ ఎంపిక కాగా ఆదివారం లాలాపేట లోని విశ్వజ్యోతి భవనంలో జరిగిన సంస్థ 42వ వార్షికోత్సవ వేడుకలలో విశ్వజ్యోతి మహిళా విభాగం అధ్యక్షురాలు శారద, విశ్వబ్రాహ్మణ ధర్మపీఠం సభాపతి, తెలుగు విశ్వవిద్యాలయ పూర్వరిజిస్ట్రార్ డాక్టర్ త్రిమూర్తుల గౌరీ శంకర్, యాదాద్రి ఆలయ పున:నిర్మాణ శిల్పాచార్యులు, స్థపతి పద్మశ్రీ డాక్టర్ వేలు ఆనందాచార్య చేతుల మీదుగా జ్ఞాపిక, నగదుబహుమతి, ధృవీకరణపత్రాన్ని అందుకున్నాడు. 10వ తరగతిలో 572 మార్కులు సాధించి అత్యున్నత శ్రేణిలో ఉత్తీర్ణుడైన విశ్వకర్మబిడ్డగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు చింతపట్ల విష్ణుచారి తెలుపుతూ సాత్విక్‌పై చదువులలో రాణించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మహామహోపాధ్యాయ డాక్టర్ పెదపాటి నాగేశ్వరరావు, మాతృసంఘం అధ్యక్షులు, తెలంగాణా రాజ్యాధికార పార్టీ ప్రధాన కార్యదర్శి వేములవాడ మదన్మోహనాచార్య, ప్రముఖ పారిశ్రామికవేత్త పాండురంగాచార్యులు, సంస్థ కార్యదర్శి చింతపట్ల మహేశ్వరాచారి, వియస్ ఉదయ్ కుమార్, ట్రస్ట్ చైర్మన్ చింతపట్ల సాయిబాబా తెలుగుబుక్ ఆఫ్ రికార్డ్సు సి.ఇ.ఒ చింతపట్ల వెంకటాచారి, ఆలేటి సిద్ధిరాములు తదితరులు పాల్గొన్నారు.




## రామన్నగూడెంలో జాయింట్ సర్వే

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ సర్వేనెంబర్‌లు 30,36,39లలో ఉన్న భూ సమస్య పరిష్కారం కోసం ఉన్నతాధికారుల



ఆదేశాల మేరకు సోమవారం రెవెన్యూ, అటవీ శాఖల మధ్య జాయింట్ సర్వేను ప్రారంభించారు. రెండు శాఖల అధికారులు, గ్రామస్థుల



ఆధ్వర్యంలో సర్వేను ప్రారంభించారు. అటవీ అభివృద్ధి సంస్థ నుండి కొత్తగూడెం, సత్తుపల్లి డిఎంలు చంద్రమోహన్, గణేష్, అశ్వారావుపేట తహశీల్దార్ రామకృష్ణ, అశ్వారావుపేట అటవీ శాఖ రేంజర్ మురళి, సర్వేయర్ నాగరాజు, ఆర్ఐ కృష్ణ, రేంజర్ చంద్రకళ, డిప్యూటి రేంజర్ రవికుమార్, అటవీ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బంది, గ్రామస్థులు మడకం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల నమోదు కొరకు కౌంటర్ ఏర్పాటు

### మున్సిపల్ కమీషనర్ నాగరాజు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు ఎదురయ్యే సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించేందుకు గాను కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని కమీషనర్ నాగరాజు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎదురయ్యే సమస్యలను ఇప్పటినుండి కార్యాలయానికి వచ్చి వ్రాతపూర్వకంగా



తెలియజేయాల్సిన అవసరం లేదన్నారు. ఫిర్యాదు నెంబర్ 6309318976 నెంబర్‌కు ( ఉదయం 10 నుండి సాయంత్రం 5గంటల లోపు) ఫోన్‌చేసి విద్యుత్, శానిటేషన్, త్రాగునీరు సరఫరా తదితర సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని సమస్య ఏదైనా జిల్లా పార్టీకి తెలియజేయాలి




## నేత్రదానం మహాదానం

**దమ్మపేట, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
నేత్రదానం మహాదానం అని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని గండుగు



లపల్లి గ్రామానికి చెందిన కోటగిరి లాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం జరిగిన దశదిన కార్యక్రమంలో జారె పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. లాలమ్మ కుటుంబ సభ్యులు తీసుకున్న నేత్రదానం నిర్ణయం పట్ల ప్రశంసలు కురిపించారు. లాలమ్మ నేత్రాలు ఇద్దరి జీవితాలలో వెలుగులు నింపుతాయని ఇలాంటి సేవా భావం సమాజానికి ఆదర్శప్రాయంగా నిలవనుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పార్టీ గురించి బహిరంగంగా ప్రెస్‌మీట్‌లు పెడితే క్రమశిక్షణ చర్యలు తప్పవు

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గానీ నాయకులు గాని పార్టీలో కొనసాగుతున్న ఇతరత్రా హోదాలలో ఉన్న ఎవరైనా గాని, వారి వారి వ్యక్తిగత ఆత్మాభిమానానికి ఏదైనా భంగం వాటిల్లినా, పార్టీలో వారిని చిన్నచూపు చూస్తున్నారని అనిపించినా, పార్టీ కార్యక్రమాలకు మాకు ఆహ్వానం అందడం లేదని బాధపడుతున్నా మీ సమస్య ఎటువంటిదైనా ముందుగా జిల్లాపార్టీకి లేదా గౌరవ కార్యనిర్వాహక అధ్యక్షులు కెటిఆర్‌కి తెలియజేయాలిలని అంతేగాని ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు బహిరంగంగా పార్టీ గురించి మాట్లాడడం గాని, ప్రెస్ మీట్ లు పెట్టడం గాని చేస్తే పార్టీ క్రమశిక్షణ చర్యలకు వెనుకాడబోదు అని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలుగా పార్టీ రాజ్యాంగానికి లోబడి గులాబీ సైనికుడిగా కంకణ బద్ధులై పనిచేసే వారికి పార్టీని సమర్ధవంతగా ఆయా నియోజకవర్గాలలో నడిపించగల సమర్థులకు మాత్రమే పార్టీనాయకత్వం బాధ్యతలు అప్పజెప్పింది తప్ప చిల్లరమల్లర నాయకులకు పార్టీ గీలైన్ దాటి పార్టీని రోడ్డు మీద పడేసే వారికి ఇవ్వరని అన్నారు. అధిష్టానాన్ని ప్రశ్నించే స్థాయి లేని నాయకులను పార్టీ పట్టించుకోదని వారిని కార్యకర్తలు మండల స్థాయి నాయకులు ఎవరు పట్టించుకోవద్దని అన్నారు. జిల్లాలో రేగా కాంతారావు, మెచ్చ నాగేశ్వరావు అనే గులాబీ సైనికులు పాకిస్తాన్ బోర్డర్ సైనికుడిలా బిఆర్ఎస్ పార్టీకి రక్షణ కవచంగా ఉంటారు తప్ప పార్టీ గీలైన్ దాటి మాట్లాడటం శత్రువుల దగ్గర గుర్తింపు కోసం వెంపర్లాలడటం చేతకాదని అన్నారు. అధిష్టానం ఆదేశాలే శిరోధార్యం అని కార్యకర్తలు నాయకులు గమనించాలని కోరారు.



# అధికార కాంగ్రెస్లో ఎంపీటీసీ స్థానాలకు పోటాపోటీ దరఖాస్తులు

## అభ్యర్థులు ఎవరైనా గెలుపే ప్రధాన లక్ష్యం

*కారేపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త*

స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పంచాయతీలలో జరగబోయే ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలకు పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో వై ఎస్ ఎన్ గార్డెన్ నందు సోమవారం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన సింగరేణి మండల స్థాయి నాయకుల సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రధానంగా ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానంగా 16 ఎంపీటీసీలకు సంబంధించి పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ఆయా ఎంపీటీసీల స్థానాలకు



అనుగుణంగా ఆసక్తికర అభ్యర్థులు జాబితాను రూపొందించారు 16 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ నుండి 103కు పైగా పోటీ చేసే అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నార. గాదెపాడు ఎంపీటీసీ స్థానానికి 13 మంది భాగ్యనగర్ తండ స్థానానికి.12 మంది అభ్యర్థులు గుంపెల్లగూడెం స్థానానికి పదిమంది పోటీ పడుతున్నారు. మిగతా ఎంపీటీసీ స్థానాల్లో నలుగురు అభ్యర్థుల నుండి 11 మందికి పైగా పేర్లు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు తలారి మాట్లాడుతూ సింగరేణి మండలంలో ఎంపీటీసీ జడ్పీటిసి స్థానాలను గెలుపొందే దిశలో



కార్యకర్తలు పనిచేయాలన్నారు. వివిధ ఎంపీటీసీ స్థానాలకు పోటీ పడుతున్న అభ్యర్థులు ఎవరి పేరు ఖరారు చేసిన అందరూ ఐక్యంగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల కాలంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయాలని సూచించారుఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు సొసైటీ డైరెక్టర్ హీరా లాల్ ఇమ్మడి తిరుపతిరావు మాజీ ఎంపీపీ బానోతు దేవల నాయక్ బానోతు రామ్మూర్తి నాయక్. ఎస్ వీరభద్రం కిలారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బౌబోయ్ కుక్కలు.. ప్రాణసంకటమే...?

### జనా వాసాలపై విరుచుకుపడి దాడి చేస్తున్న కుక్కలు...

*చిన్నారుల పట్ల ఆదమరిస్తే ప్రాణం తీసినట్లే...!*

### కొణిజర్ల మండలంలో పెరుగుతున్న కుక్క కాటు కేసులు..

### .తొమ్మిది నెలల్లో 656 మందిపై దాడి..

### నియంత్రించాలని అధికారులకు ప్రజలు వేడుకోలు...

*కొణిజర్ల అక్టోబర్ 06 ప్రభాత వార్త:*

గ్రామ సింహాలని కుక్కలకు మంచి పేరున్నా.. అది ఒకప్పటి మాటగా చెప్పవచ్చు.. కాగా నేడు మాత్రం అవే కుక్కలు కాస్త తిరగబడి జనావాసాలపై విరుచుకుపడి దాడి చేస్తూ గాయపరుస్తూ, ఎవరూ చూడకపోతే సింహాల్లా చంపి పీక్కు తింటున్న ఘటనలలు చుస్తే కుక్కలు ప్రాణసంకటంగా మారిందనడంలో సందేహం లేని వాస్తవం. ఇలా నిత్యం ఎదో ఒక చోట కుక్కల దాడుల ఘటనలు వింటూ చూస్తూనే ఉన్నాం.. ఇదే పరిస్థితి కొణిజర్ల మండలంలో కూడా విపరీతంగా దాపరించడంతో, వీటి సమస్యనెలా అదుపు చెయ్యాలో అర్ధం కాని



పరిస్థితి నెలకొనడంతో, ప్రజలు రోడ్లపై వెళ్ళాలంటే బిక్కు బిక్కు మంటూ తిరగాల్సి వస్తుంది.ఇదిలా ఉండగా.. ఈ సంవత్సరం కొణిజర్ల మండలంలో జనవరి నుండి సెప్టెంబర్ వరకు మొత్తం తొమ్మిది నెలల్లోనే 656 మంది మనుషులపై కుక్కలు డాడీ చేసి గాయపర్చినాయని స్థానిక పీహెచ్సీ వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబోయ్ కుక్కల బెడద గ్రామాల్లో తీవ్రంగా ఉందని, ఒక్కో గ్రామంలో ప్రతీ రోజు మూగ జీవాలపై దాడి చేసి చంపుతున్నాయని, అదమరిస్తే మనుషులు పైనా డాడీ చేసి గాయపరుస్తున్నాయని, ఇక చిన్నపిల్లలను వంటరిగా బయటికి పంపితే ఇంటికి తిరిగొచ్చే పరిస్థితి కరువై, కాపలా కాయల్సిన దుస్థితి వచ్చిందని, సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల పంచాయతీల పాలనాధికారులకు అనేక సార్లు విన్నవించినా పట్టించుకోలేదని వాపోతున్నారు. ఈ మధ్యనే కుక్కల సమస్యపై ద్రుష్టి సారించిన సుప్రీం కోర్టు.. కుక్కల బీతి నుండి ప్రజలను కాపాడేలా ప్రభుత్వం తక్షణమే స్పందించి నియంత్రణా చెర్యలు చేపట్టి, జనావాసాల్లో తిరగకుండా వాటి ప్రత్యేక వసతి ఉండేలా ఏర్పాట్లు చేసి ప్రజలకు రక్షణ కల్పించాలని ఆదేశించిన విషయం తెలిసిందే..కావునా తక్షణమే ప్రభుత్వ యంత్రాంగం స్పందించి కుక్కల నియంత్రణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.చికిత్స తప్పనిసరి... వైద్యులు రాధాకృష్ణ..కుక్క కాటు సమస్యలపై స్థానిక పెద్దగోపాటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రాధాకృష్ణ మాట్లాడుతూపెంపుడు జంతువులు, కుక్కలు, కోతులు, పిల్లి, ఎలుక మారేవైనా సరే అవి కరిచినా, నోటితో పట్టుకున్నా సరే వాటి లలాజలం నుండి రేబిస్ వైరస్ సంక్రమించే అవకాశం కచ్చితంగా ఉందని, తద్వారా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుందని, పెంపుడు జంతువులేగా ఏంకాదులేనని ఉదాసీనత వహించకుండా, దగ్గర్లో ఉన్న ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్యుల సూచనలు, సలహాలతో చికిత్స తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరినారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం సిద్ధం

*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల సిపిఎం కమిటీ స మావేశం మద్దులపల్లి గ్రామం లో సోమ వారం సీనియర్ పార్టీ నాయకులు వింజం నాగభూషణం అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రా బోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఎం పా ర్టీ అన్ని స్థానాల నుండి పోటీ చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బాదావత్ శ్రీను,గుం డా వెంకట్ రెడ్డి,కిన్నెర రామచంద్రయ్య, రాయల సత్యనారాయణ,అడపా ఉపేం దర్,ఆర్ఎం లక్షి ్మ,సకినాల శీను,లావుడి యా రామ,దేగల రాంబాబు తదితరులు



పాల్గొన్నారు.

# మద్దులపల్లి లో ప్రత్యేక వైద్య శిబిరం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*కామేపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం మద్దులపల్లి ప్రభు త్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాం గణంలో మంగళవారం ప్రత్యేక వైద్య శిబి రాన్ని నిర్వహిస్తున్నట్లు కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ నెల్లూరి చందన సోమవారం తెలి పారు.భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధి కారి,ఖమ్మం వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వ హిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో స్త్రీ వైద్య నిపుణులు,చిన్నపిల్లల వైద్యులు,చర్మ వ్యాధి నిపుణులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

అవసరమైన వారికి మందులను పంపిణీ చేస్తారని,ఆ రోగ్యపరమైన సలహాలు,సూచనలు కూడా చేస్తారని తెలిపారు.ఉదయం 10 గంట ల నుండి ప్రారంభమయ్యే ఈ శిబిరాన్ని మహిళలు,రోగులు, గ్రామస్తులు, చిన్నపి ల్లలు,చర్మవ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిబిరం విజయ వంతం కోరుతూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వ ర్యంలో ప్రచార కార్యక్రమం కూడా నిర్వ హించినట్లు డాక్టర్ చందన తెలిపారు.




## విద్యార్థి..ఉపాధ్యాయురాలు..ఓ పాఠశాల

*ఏన్కూరు,అక్టోబర్ 06, ప్రభాత వార్త :*



పాఠశాలలో ఒకే ఒక విద్యార్థికి మాత్రమే పాఠాలు బోధిస్తున్నారు. ఖమ్మం జిల్లా ఏ న్కూరు మండల పరిధిలోని శ్రీరామగిరి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఉంది.అందులో ఒక టీచర్ ఉన్నారు.అదేమీ వింత కాదు..కానీ విద్యార్థి కూడా ఒక్క రే ఉన్నారు.ఈ విషయం తెలుసుకున్న చాలామంది ఆశ్చర్యపోతున్నారు.ఒకే విద్యా ర్థితో స్కూల్ నడుస్తుందా అంటూ నోరేల్ల బెడుతున్నారు.అవును ప్రభుత్వ ప్రాథమి కోన్నత పాఠశాలలో ఒకే విద్యార్థికి విద్యాబోధన కొనసాగుతుంది.ప్రభుత్వ పాఠశాల కు మాత్రం ఒకే ఒక విద్యార్థి రావడం ఆశ్చర్యం కలిగిస్తుంది.ఐదవ తరగతి చదువు తున్న బాణాల మహేష్ ఒక్కడే ఉండటం విశేషం.ఒకప్పుడు విద్యార్థులతో కలకల లాడిన పాఠశాల నేడు విద్యార్థులు లేక కళా హీనమైపోతుంది.ఆ గ్రామంలోని విద్యా ర్థుల తల్లిదండ్రులు సంక్షేమ గురుకులాల వైపు మొగ్గు చూపడం వలన రానురాను విద్యార్థుల సంఖ్య తగ్గిపోతూ వస్తుంది.2024 అక్టోబర్ నెలలో సాదఖున్(ఎస్ జీ టీ) ఉపాధ్యాయురాలు బదిలీపై వచ్చింది.ఆ సమయంలో ఆ పాఠశాలలో ముగ్గురు విద్యార్థులు ఉండగా..ఈ ఏడాది జూన్ లో ఒకరు,జూలైలో మరొకరు గురుకుల పా ఠశాలలకు వెళ్లడం వలన ప్రస్తుతం ఒక విద్యార్థి మాత్రమే ఉన్నాడు.అతడికి సెకండ్ గ్రేడ్ టీచర్ (ఎస్ జీ టీ) సాద ఖున్ పాఠాలు బోధిస్తున్నారు.

## జాతర హుండీ లెక్కింపు పూర్తి 1,92, 437 రూపాయలు పెరిగిన ఆదాయం



*కారేపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త*

దసరా ఉత్సవాల సందర్భంగా సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ జాతర కు సంబంధించి హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ప్రతి ఏడాది విజయదశమి (దసరా)ను పురస్కరించుకుని ఇక్కడ ఐదు రోజుల పాటు అమ్మవారి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. ఈ నెల 2న ప్రారంభమైన జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కలు చెల్లించుకున్నారు. గత సంవత్సరం జాతర ఆదాయం కంటే ఈ సంవత్సరం 1,92, వేల 437 రూపాయలు ఆదాయం అదనంగా లభించింది. గత సంవత్సరం 27 లక్షల 17949 రూపాయలు జాతరకు ఆదాయం రాగా ఈ సంవత్సరం 29 లక్షల పదివేల రూపాయలు ఆదాయం సమకూరింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో హుండీ ఆదాయాన్ని లెక్కించగా పెద్ద వాహన పూజలకు 5.1,82,800, . ద్విచక్ర వాహనాల పూజలకు 1,89,100, గోత్ర నామార్చన పూజలకు రూ.42,360, కుంకుమార్చన పూజలకు రూ.81,030, వేలం పాట హక్కుల ద్వారా కొబ్బరికాయలు, పూజా సామగ్రికి రూ.3,14,000,లడ్డూ, పులిహోరకు రూ.1,51,000, మిఠాయిలకు రూ.2,10,000, పుట్నాలకు రూ.72,000, ఐస్ క్రీమ్ లకు రూ.36,500, కొబ్బరి చిప్పలకు రూ.1,81,000, హుండీ ఆదాయం రూ.7,41,764, జాతరలో దుకాణాల స్థల ఏర్పాటు కిరాయిలకు రూ.5,40,650, విరాళాలు రూ.3,696, చీరల వేలం రూ.80,486, వాహన పూజలు చేయు పూజారుల లైసెన్సులకు రూ.84,000 ఆదాయం వచ్చింది. ఈ కార్యక్రమంలో పర్సా ట్రస్ట్, దేవాలయ చైర్మన్ పర్సా పట్టాభి రామారావు, దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఈ.వెంకటేశ్వరరావు, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వేణుగోపాలాచార్యులు, దేవాదాయ శాఖ సిబ్బంది, పరాకమని సేవకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

**ఎన్నికలు జరగటం ఖాయం -మాజీ ఎమ్మెల్యే**

**సత్తుపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త :**



ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలు అమలు చేయటంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ వైఫల్యాలను ప్రజలు ముందుకు తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సత్తుపల్లి లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో సోమవారం బిఆర్ఎస్ మండలస్థాయి ముఖ్య నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల పై నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండలంలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు మారవాని, 13 ఎంపిటీసీలు 21యొక్క గ్రామపంచాయతీ లలో జరిగే ఎన్నికలలో తేలిగ్గా తీసుకోవద్దని పట్టుదలతో ఎన్నికల్లో ముందుకెళ్దామని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కార్యకర్తలకు నాయకులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సవాలక్ష వాగ్దానాలు చేసిందని వాటిలో ఏవి నెరవేర్చలేదని అమలు గాని హామీలను స్థానిక సంస్థల్లో ప్రజల ముందుకు తీసుకెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఎక్కువ స్థానాలు వచ్చే విధంగా ఆయా గ్రామ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి గా కేసీఆర్ పాలనలో దసరాకి బతుకమ్మ చీరలు, క్రిస్మస్ కు గిఫ్ట్, ఆడపిల్లలు పెళ్లిళ్లకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ లాంటి పథకాలు రెగ్యులర్గా ఇచ్చే వాళ్ళమని నేడు అవి తూతూ మంత్రంగా ఇస్తున్నారనిఆయన ప్రభుత్వం తీరుపైదుయ్యబట్టారు. సత్తుపల్లిలో తాము 100 పడకుల ఆసుపత్రిని మంజూరు చేయించామని అది నిర్మాణాలు పూర్తి అయిన ప్రారంభించకుండా శిథిలావస్థలో ఉన్న ఆసుపత్రిలోనే వైద్యశాల అందిస్తున్నారని ఆయన అన్నా రు. గ్రామపంచాయతీల్లో పల్లె ప్రకృతి వనాలు ఎండిపోయి, పారిశుద్ధం పడకేసి, పల్లెల్లో విష జ్వరాలు ప్రబలు తూన్నాయని, పంచాయతీలలో పాలన పడకేసిందని ఇలాంటి ప్రజా వ్యతిరేకతను మనం ఓటుగా మలుచుకోవాలని కార్యకర్తలకు నాయకులకు సండ్ర సూచించారు. ఆంధ్ర నుంచి నిత్యం ఇచ్చలవిడిగా ఇసుక వస్తుందని దాన్ని పట్టించుకునే నాథుడు లేదని, పెన్షన్లు పెంచుతామన్నారు వృద్ధులు వికలాంగులు ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచలేదని ఇందిరమ్మ ఇల్లు సైతం కొందువా కప్పుకున్న వారికి ఇస్తున్నారని ఈ విషయాలన్నీ ప్రజలు గమనిస్తున్నారని ప్రభుత్వ తీరును ఓటు బ్యాంకుగా మలుచుకోవాలనిసండ్ర వెంకట వీరయ్య సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ కుసంపూడి మహేష్, మాజీ మండల సర్పంచులు సంఘం అధ్యక్షులు మందపాటి శ్రీనివాస్ రెడ్డి, గంగారం సొసైటీ అధ్యక్షులు మందపాటి వెంకటరెడ్డి, ఎస్ హరికృష్ణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కె రామారావు, మాజీ ఎంపీపీ దొడ్డ హైమావతి శంకర్రావు,మండల పట్టణ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు , ఎస్కే రఫీ, మల్లూరి అంకం రాజు, మోదుగు పుల్లారావు ,కాల్నేనివెంకటేశ్వరావు, షేక్ చాంద్ పాషా,రఘు, అనిల్, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.







# చీఫ్ జస్టిస్ గవాయిపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త**



గౌరవప్రదమైన స్థానంలో ఉన్నటువంటి భారత ప్రధాన న్యాయమూర్తి గవాయ్ పై జరిగిన దాడిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు సోమవారం తీవ్రంగా ఖండించారు. భారతదేశ చరిత్రలో ప్రధాన న్యాయమూర్తి పై ఇలాంటి దాడులు జరగటం అనేది గతంలో ఎన్నడూ లేదని దేశ చరిత్రలో ఇది ఒక చీకటి రోజు అని వారు అన్నారు. ఒక గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి రాజ్యాంగం కల్పించిన హక్కుతో న్యాయం ధర్మం వైపు నడుస్తున్నటువంటి ప్రధాన న్యాయమూర్తిగవాయ్ అలాంటి గౌరవప్రదమైన వ్యక్తిపై దాడి చేయటం అనేది మా మనసును ఎంతో కలిచివేసిందని ఎమ్మెల్యే దంపతులు అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయ్ పై దాడి చేసిన వ్యక్తిని వారి వెనకున్న శక్తులని తగిన బుద్ధి చెప్పి భవిష్యత్తులో మళ్లీ ఎవరిపైన ఈ ఇలాంటిది పునరావతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గౌరవప్రదమైన స్థానంలో కూర్చున్నటువంటి వారికి జ్యుడీషియల్ సేఫ్టీ సెక్యూరిటీ ఎంతో ముఖ్యమని ఎమ్మెల్యే దంపతులు అన్నారు.

# గంగిశెట్టి ని పరామర్శించిన ఎమ్మెల్యే..

**సత్తుపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త :**



సత్తుపల్లి పట్టణసీనియర్ కాంగ్రెస్ నాయకులు గంగిశెట్టి ప్రసాద్ ఇటీవల అనారోగ్య పాలుకాగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు సోమవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే సత్తుపల్లి పట్టణానికి చెందిన గుండు ఉమామహేశ్వరరావు ఇటీవల హార్ట్ సర్జరీ జరగగా వారి స్వగృహానికి వెళ్లి ఉమాను పరామర్శించి వారి ఆరోగ్యం గురించి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్పర్సన్ తోట సుజలా రాణి, నీలాద్రి ఆలయ కమిటీ ట్రస్ట్ మెంబర్ గంగిశెట్టి జగదీష్ కుమార్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, పలువురు పాల్గొన్నారు.

# ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోషకాహారాన్ని అందించాలి

**కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త**



ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు తప్పనిసరిగా పోషకాహారాన్ని అందించాలని కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి తల్లులను కోరారు చంద్రు పట్ల సెక్టార్ పరిధిలో బాలాజీ నగర్ తో పాటు సోమవారంప్రాజెక్టు పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి మండలాల పరిధిలో అంగన్వాడీ కేంద్రాలలో పోషకాహారాన్ని ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. తల్లులకు పోషక విలువల గురించి వివరించడం బరువు తక్కువ పిల్లల కు రక్తహీనత ను నివారించాలని, అనుదిన ఆహారంలో ప్రతిరోజు పోషక విలువలు కలిగిన భోజనాన్ని అందించాలని తల్లులను కోరారు. తల్లులు తమ పిల్లలను ప్రతిరోజు అంగన్వాడి కేంద్రం కు పంపించాలని ఐదు సంవత్సరాలలోపు పిల్లల పట్ల తల్లులు ప్రత్యేక శ్రద్ధను వహించాలని కోరారు. గ్రామాలలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ కేంద్రాలలో తల్లులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమాలలో పర్యవేక్షకులు సుజాత, భవాని, వెంకటమ్మ, లతోపాటు అంగన్వాడీ ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ ప్రముఖులు, తల్లులు, పిల్లలు ,పాల్గొన్నారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ చేయూత

**నిరుపేద విద్యార్థినికి ఆర్థిక సహాయం**

**కల్లూరు, అక్టోబర్ 06, ప్రభాతవార్త**





కల్లూరు మండలం ముగ్గు వెంకటాపురం గ్రామానికి చెందిన చింతకాయల రామలక్ష్మి తండ్రి పుల్లారావు , తల్లి వెంకటరమణ నవోదయ పాలేరు పాఠశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి నీట్ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో 438 మార్కులతో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు వచ్చింది. కానీ వారి ఆర్థిక పరిస్థితి అమ్మాయి ఫీజులు కట్టడానికి అడ్డంకిగా మారాయి. తండ్రి వ్యవసాయ కూలీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఇలాంటి సమయంలో స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులు వరకా రామారావు ను సంప్రదించి వారి ఆర్థిక పరిస్థితిని గురించి స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి వివరించిన తర్వాత వరకా రామారావు విద్యార్థి ఇంటికి వెళ్లి ఆర్థిక పరిస్థితిని పరిశీలించి ఎన్నారై దాతలకు వివరించగా వారి సహకారంతో విద్యార్థికి మొదటి సంవత్సరం ఫీజు రూ 1,12,000, గాను, మొదటి విడతలో 50,000/ విద్యార్థికి సోమవారం చెక్ ను అందించడం జరిగింది. ఆర్థిక సహాయం అందించినందుకు విద్యార్థి, తల్లిదండ్రులు బంధుమిత్రులు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ కి, సభ్యులు వరకా రామారావు కి వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలి

**పెనుబల్లి, అక్టోబర్ 06, ప్రభాతవార్త**



రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం సంసిద్ధం కావాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పిలుపునిచ్చారు. సోమవారం వియం. బంజర్ సప్తపది ఫంక్షన్ హాల్లో పెనుబల్లి మండల నాయకులతో సండ్ర సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప దీక్షలు తీసుకున్న స్వాములు..

**దేవాలయంలో అయ్యప్పల సందడి.....**

**సత్తుపల్లి అక్టోబర్ 6 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలో జే వి ఆర్ పార్క్ ఎదురుగా కొలువై ఉన్న శ్రీ హరిహరాత్మజ అయ్యప్ప స్వామి దేవాలయం నందు సోమవారంరోజు 76 మంది భక్తులు అయ్యప్ప దీక్ష మాలాధారణ చేసారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున గం5.00 నుంచి గణపతి హోమం అయ్యప్పస్వామి పంచామృత అభిషేకం నిర్వహించి ఆలయ ప్రధాన అర్చకులు వెంకట సురేష్ ఆచార్యులు భక్తులకు మాలాధారణ చేసారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో అధ్యక్షులు దోసపాటి అమరలింగేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ సమావేశంలో అక్టోబర్ 16వ తేదీ నుంచి నవంబర్ 30వ తేదీ వరకు దీక్షా దారులకు అన్న ప్రసాదం (బిక్ష) ఏర్పాటు చేయుటకు తీర్మానం చేయడమైనది. ఈ సమావేశంలో ఆలయ ప్రధాన కార్యదర్శి బొబ్బా శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు ద్రోణంరాజు మల్లిఖార్జునశర్మ, మాజీ అధ్యక్షులు వందనపు సత్యనారాయణ సభ్యులు రావి నాగేశ్వరరావు, మామిళ్ళపల్లి హరిబాబు, దురిశేటి శ్రీనివాస్, గుడిమెట్ల సోమేశ్వరరావు, ఇమ్మనేని శ్రీనివాస్, పోలిశెట్టి శివకుమార్ పాల్గొన్నారు.



# దేశ వ్యవసాయ రంగంపై ట్రంప్ పెత్తనం..

**అమెరికాకు మోకరిల్లిన మోడీ..**

**వ్యవసాయరంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం..**

**సోమనాథన్ కమిషన్ ను అమలు చేయాలి..**

**రైతాంగ ఉద్యమాలతోనే చట్టాలు నల్ల చట్టాలు వెనక్కి..**

**వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవాలంటే రైతు ఉద్యమాలు తప్పవు..**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్..**

**రైతు సంఘం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులుగా బిక్కసాని గంగాధర్,**

**గుడవర్తి నాగేశ్వరరావు ఏకగ్రీవ ఎన్నిక**

*కూసుమంచి, అక్టోబర్ 6 (ప్రభాతవార్త) :*

మన దేశ వ్యవసాయ రంగంపై అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ పెత్తనం వహిస్తున్నారని, దేశ ఆహార ఉత్పత్తులపై విదేశీ పెత్తనం చెలాయిస్తుంటే దేశ ప్రధాని మోడీ మాత్రం మోనంగా ఉండి, రైతన్నకు నష్టపరిచే చట్టాలను తీసుకొస్తున్నారని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ విమర్శించారు. మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ల పాలేరు డివిజన్ తెలంగాణ రైతు సంఘం డివిజన్ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ..మనదేశ వ్యవసాయ ఉత్పత్తులు, ఆహార ఉత్పత్తులపై అమెరికా, విదేశీ కంపెనీలు పెత్తనం చేస్తున్నాయని విమర్శించారు. దేశ వ్యవసాయ రంగాన్ని నాశనం చేసే పనిలో ప్రధాని నరేంద్ర మోడీ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో పండించే వరి, గోధుమ మొక్కజొన్న, పత్తి, మిర్చి, తదితరుల పంటలను ఆహార ఉత్పత్తులపై బహుళ జాతి కంపెనీల కన్ను పడిందన్నారు. మన దేశ ప్రజలకు సరిపడే (140 కోట్ల ప్రజలకు) ఆహార ఉత్పత్తులను అందించి, ప్రజల ఆకలి తీర్చే రైతన్నలను, వ్యవసాయ రంగాన్ని నష్టపరిచే పనిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, అమెరికా నుంచి వచ్చే వ్యవసాయ ఉత్పత్తులను (వరి,మొక్కజొన్న, గోధుమలు, రొయ్యలు, మాంసం, పాలు, తదితర ఉత్పత్తులు) దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు తగ్గించి, మన దేశం నుండి ఎగుమతి చేసే వ్యవసాయ ఉత్పత్తులపై, వస్తువులకు సుంకాలను పెంచి, ఇలానే ఒప్పందాలు చేసుకోవాలని అమెరికా మన దేశాన్ని ఒత్తిడి చేస్తుంటే, అమెరికా పెట్టిన షరతులకు ఒప్పుకొని రైతాంగాన్ని నష్టపరిచి, రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతున్న మోడీ కనీసం రైతుల తరుపున మాట్లాడ కుండా మోనం వహిస్తున్నారని విమర్శించారు.



దేశంలో రోజుకు 7మంది రైతుల ఆత్మహత్యలు..

కేంద్రంలో 2014 లో అధికారం చేపట్టిన మోడీ దేశంలో రైతులు ఆత్మహత్య లేకుండా చేస్తానని, లాభసాటిగా వ్యవసాయాన్ని చేస్తానని చెప్పిన మోడీ, నేడు దేశంలో రైతులకు వ్యతిరేకంగా పనిచేస్తూ కార్పొరేట్ కనుసైగల్లో మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని దీంతో వ్యవసాయ రంగంలో రైతు చేసే వ్యవసాయంలో పంట దిగుబడులు సరిగ్గా రాక, వ్యవసాయ పెట్టుబడును పెరిగి, పెట్టుబడులు కూడా పూడక అప్పుల పాలై రైతన్నలు దేశంలో ప్రతిరోజు సుమారు 7 గురు రైతుల చొప్పున ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు

.రైతు ఉద్యమాల తోనే.. నల్ల చట్టాలు వెనక్కి.

.తెలంగాణ రైతు సంగం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుమాదినేని రమేష్, బొంతు రాంబాబు..

కార్పొరేట్ శక్తులకు తలవంచి దేశ వ్యవసాయరంగాన్ని నాశనం చేసే నల్ల చట్టాలను మోడీ ప్రభుత్వం తీసుకు వచ్చిందని, నల్ల చట్టాలకు వ్యతిరేకంగా రైతు సంఘాల ఆధ్వర్యంలో 13 నెలల పాటు దేశ నడి ఒడ్డున రైతు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి ఆ నల్ల చట్టాలను వెనక్కి తీసుకునే వరకు పోరాటాలు నిర్వహించి విజయం సాధించారని గుర్తు చేశారు. అలాగే ప్రస్తుతం వ్యవసాయ రంగాన్ని దివాళా తీసే పనిలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, రైతుల నుంచి వ్యవసాయాన్ని దూరం చేసే కుట్రలో భాగంగా కార్పొరేట్ శక్తులు పనిచేస్తున్నాయని, ఈ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, ఇలానే కార్పొరేట్ కంపెనీలకు అనుగుణంగా ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటే రైతు తరుపున రైతు ఉద్యమాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.వ్యవసాయ పితామహుడు డాక్టర్ సోమనాథన్ కమిషన్ ను అమలు చేయాలని, ప్రస్తుత వాతావరణ మార్పులకు పంటలు దెబ్బతింటున్నాయని, అధిక వర్షాలతో మిర్చి, పత్తి పంటలు దెబ్బతింటున్నాయని, రైతులకు పెట్టుబడుల పెరిగి,దిగుబడులు సరిగ్గా రాక రైతులను నష్టపోతున్నారని రైతులకు పెట్టుబడి ఎంత అవుతుందో అంతకు రెండింతలు కలిపి రైతులను ఆదుకోవాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శిగా బిక్కసాని గంగాధర్ గుడువర్తి నాగేశ్వరరావు, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.మహాసభకు ముందుగా రైతు సంఘం జెండాను యడవల్లి సత్యనారాయణరెడ్డి ఆవిష్కరించారు. అధ్యక్ష వర్గంగా యడవల్లి రమణారెడ్డి, రచ్చ నరసింహారావు, తోట వెంకటరెడ్డి, తాళ్లూరి నాగేశ్వరరావు జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తోటకూరి రాజశేఖర్, బింగి రమేష్, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, ఇంటూరి అశోక్, చేగమ్మ సొసైటీ అధ్యక్షులు బడేటి శ్రీనివాస్ రావు, రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.






## ఎవరికి వారే.. యమునా (సెల్ ఫోన్ ) తీరే...!

**అపహస్యంగా మారిన ప్రజావాణి**

**ప్రజావాణిలో సెల్ ఫోన్ లో అందరూ బిజీ.. బిజీ...!**

**మొక్కుబడిగా సాగిన ప్రజావాణి గైర్హాజరైన కొందరు**

**అధికారులుప్రజావాణికి అధికారులు కొత్త నిర్వచనం**

*నేలకొండపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త:*

ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావాణి కార్యక్రమం అపహస్యంగా మారింది. ఖిఎవరికి వారే.. యమునా ( సెల్ ఫోన్ ) తీరేఖి అన్న చందంగా ప్రజావాణి ప్రతిబింబించింది. సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులు అందరు సెల్ ఫోన్ లతో బిజీ..బిజీగా గడిపారు. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు తన సెల్ ఫోన్ లో మాట్లాడుతూ భూభారతికి సంబంధించిన పత్రాల పై సంతకాలు చేస్తూ బిజీగా కనిపించారు. మండల స్థాయి తహసిల్దార్ సెల్ ఫోన్ లో మాట్లాడుతూ ప్రజావాణికి సంబంధం లేని పనులలో మునిగిపోవడంతో తామేమి తక్కువ కాదంటూ ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ఖికొందరుఖి అధికారులు ఉద్యోగులు కూడా సెల్ ఫోన్ లకు ఖిపనిఖి చెప్పారు. దీంతో ప్రజావాణి కార్యక్రమం అంతా సెల్ ఫోన్ లతో బిజీ.. బిజీ గా మారటంతో సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వివిధ గ్రామాల ప్రజలు చూస్తూ అవాక్కై, చేష్టలుడికి నిచ్చేస్టులైపోయారు. ఇదిలా ఉంటే ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాల్సిన ఖికొందరుఖి మండల స్థాయి ముఖ్య అధికారులు అసలు కనిపించలేదు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చి సంతకాలు పెట్టి వెళ్ళారా లేక గైర్హాజర్ అయ్యారో.. ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సదరు రెవెన్యూ శాఖకే తెలియాల్సి ఉంది. కాగా, ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావలసిన ఖికొందరుఖి మండల స్థాయి అధికారులు తమ క్రింది స్థాయి ఉద్యోగులను పంపడం గమనార్హం. నేలకొండపల్లిలో ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు ఖికొత్త నిర్వచనంఖి పలకటం విశేషం. మొత్తం మీద ప్రజావాణి కార్యక్రమం ఖితూతూఖి మంత్రంగా మొక్కుబడిగా మారటం ప్రజలలో తీవ్ర చర్చనీయంగా మారింది.



## మంత్రి ఇలాకాలో పల్లె దవాఖాన వైద్యుల నిరక్ష్యం.! .


**వైద్యల నిరక్ష్యంతో!!!**

**పేదలకు అందని ప్రభుత్వ వైద్యం.!..**

*తిరుమలాయపాలెం, అక్టోబర్ 06(ప్రభాత వార్త)*

గ్రామీణ ప్రాంతాల నిరుపేద ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి సత్ఫలితాలు మాత్రం కానరావడం లేదు.! స్వయాన రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గం తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించడం లేదు. స్థానిక పల్లె దవఖానలో నలుగురు ఆశ వర్కర్లు, ఇద్దరు ఏఎన్ఎంలు, ఒక ఎం.ఎల్.హెచ్.పి మొత్తం ఏడుగురు సిబ్బంది ఉండగా ఏ రోజు కూడా పూర్తిస్థాయిలో సిబ్బంది మొత్తం హాజరుకాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా సోమవారం వైద్యం అందించాల్సిన ఉన్న ఒక్క ఎం.ఎల్.హెచ్.పి ఉదయం 10:30 గంటలు దాటినా కూడా విధులకు హాజరు కాలేదు. గతంలో కూడా వీరు ఇష్టానుసారంగా విధులకు హాజరవుతున్నట్టు అనేక ఆరోపణలు ఉన్నాయి. ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటూ ప్రజలకు అందించాల్సిన వైద్య సేవలను అందించకపోగా ప్రభుత్వ లక్ష్యానికి నీరుగారుస్తున్న వైద్యులు.. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు మారడంతో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు విజంభిస్తున్నాయి. దీంతో ప్రజలు డెంగీ, డయేరియా, విష జ్వరాలు మొదలవుతున్నాయి. వైద్య అధికారులతో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో, పేద రోగులు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చూపించుకునే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. చివరకు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తూ. .ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు.ఇలాంటి ఘటనే ఇటీవల మండల పరిధిలో చోటు చోటుచేసుకున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి నిరక్ష ్యంగా విధులకు హాజరవుతున్న వైద్య సిబ్బందిపై విచారణ జరిపి తగ్గిన చర్యలు తీసుకోవాలని మండలంలోని ప్రజలు, వివిధ ప్రజా సంఘాలు, వివిధ పార్టీ నాయకులు కోరుకుంటున్నారు.





# అంచెలంచెలుగా ఎదిగిన ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి





**హైదరాబాదులోని స్వగృహంలో గుండెపోటుతో ఆకస్మికంగా కన్నుమూత**

**మంత్రి గడ్డం వివేక్, మల్టీజోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు**

**నేడు వెంగన్నపాలెంలో అంత్యక్రియలు**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 6 :** మండల పరిధిలోని వెంగన్నపాలెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ) సబ్బతి విష్ణుమూర్తి హైదరాబాద్ లోని బంజారాహిల్స్ రోడ్ నంబర్ 10లోని ఐఏఎస్ క్వార్టర్స్ లోని తన నివాసంలో గుండెపోటుతో ఆదివారం రాత్రి ఆకస్మికంగా కన్నుమూశారు. ఆయన ఇంట్లో ఉన్న సమయంలోనే ఒక్కసారిగా అస్వస్థతకు గురవడంతో ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలోనే ఆయన తుది శ్వాస విడిచారు. సుదీర్ఘకాలంగా పోలీస్ శాఖలో అంచెలంచెలుగా ఎదుగుతూ, వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. ప్రజల భద్రత కోసం అనునిత్యం కృషిచేసిన అధికారిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తలపై ఉన్న మూడు సింహాలే తన దైవంగా భావించి నిరంతరం ప్రజాసేవ చేశారని జనం కొనియాడుతున్నారు. సహచరులు సైతం పోలీస్ డిపార్ట్మెంట్ లో ఆయన సేవలు స్మరించుకుంటూ నివాళులు అర్పించారు. ఎసిపి విష్ణుమూర్తి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందిన వార్త పోలీస్ శాఖలో సైతం విషాదాన్ని నింపింది. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి సోమవారం బంజారాహిల్స్ లోని విష్ణుమూర్తి నివాసంలో భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం నాడు మండల పరిధిలోని వెంగన్నపాలెం స్వగ్రామంలో పోలీసు లాంఛనాలతో ఎసిపి విష్ణుమూర్తి భౌతికకాయానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం గ్రామానికి చెందిన 1991 బ్యాచ్ సబ్బతి విష్ణుమూర్తి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం ఏసీపీ గా విధులు నిర్వహిస్తున్నారు. 1992 నుండి కొత్తగూడెం, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్, జి ల్లాలో పలు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐగా పనిచేశారు. ఆయన పనిచేసిన ప్రతి చోట నేరాలను అరికట్టేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కఠినంగా వ్యవహరించేవారనే పేరుంది. ఆయన సిఐగా పదోన్నతి పొందిన తరువాత వరంగల్ జిల్లాలో పనిచేస్తూ, ఎస్పీఎఫ్ డిఎస్పీగా పదోన్నతి పొందారు. ఈయన రాష్ట్ర ఎస్సి, ఎస్టీ పోలీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపకునిగా, జాతీయ అధ్యక్షునిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఏసిపి విష్ణుమూర్తి ఆకస్మిక మరణాన్ని స్నేహితులు, బంధువులు, గ్రామస్తులు తట్టుకోలేకపోతున్నారు.



## జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల అభ్యర్థుల ఖర్చు పరిమితులు

**గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో అధికారుల సమీక్ష**

**సూచనలు చేసిన జెడ్పి సీఈఓ, డీపీవోలు**

**కొత్తగూడెం, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

జిల్లాలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీలు ఖర్చు చేయగల వ్యయ పరిమితులను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి ్ర, డీపిఓ రాంబాబు లు సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఎన్నికల ఖర్చు పరిమితులు, వ్యయ పర్యవేక్షణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీఈఓ నాగలక్ష్మి ్ర మాట్లాడుతూ... అభ్యర్థులు ఎన్నికల ఖర్చు పరిమితులను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఎన్నికల కమిషన్ నిర్ధేశించిన ప్రకారం జెడ్పిటిసి అభ్యర్థులు రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థులు రూ.1.50 లక్షలు వరకు, సర్పంచ్ అభ్యర్థులు గ్రామపంచాయతీ జనాభా ఆధారంగా రూ.2.50 లక్షలు లేదా రూ.1.50 లక్షల వరకు వ్యయం చేయవచ్చని తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.2.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.50,000ల వ్యయ పరిమితి, 5 వేల జనాభా కంటే తక్కువ ఉన్న గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థికి రూ.1.50 లక్షలు, వార్డు సభ్య అభ్యర్థికి రూ.30,000ల వ్యయ పరిమితి ఉంటుందని వివరించారు. డీపిఓ రాంబాబు మాట్లాడుతూ... అభ్యర్థులు పోటీ చేసే ప్రాంతంలో రాజకీయ పార్టీలు చేసే ప్రచార ఖర్చులు కూడా ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖాతాలో చేర్చబడతాయని తెలిపారు. ప్రచారంలో వాహనాలు, మైక్ సెట్లు, పోస్టర్లు, బ్యానర్లు, పాంప్లెట్లు మొదలైన వాటి ఖర్చులు కూడా లెక్కలో చూపించాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసిన ప్రతి అభ్యర్థి ఎన్నికల అనంతరం 45 రోజుల్లోపు తమ తుది ఖర్చు నివేదికలను సంబంధిత నియామక అధికారికి సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, ఖర్చు పర్యవేక్షణ కమిటీలు, వీడియో సర్వైలెన్స్ టీములు కఠినంగా పర్యవేక్షణ జరపనున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ జెడ్పి సీఈవో చంద్రశేఖర్,ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లక్ష్మణ్ అగర్వాల్, భారతీయ రాష్ట్ర సమి తి అనుదీప్, సిపిఐ పార్టీ శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ నోముల రమేష్, సిపిఐ ( ఎం) సత్యనారాయణ మరియు సిపిఐ ( ఎం సి ) గౌరీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య విద్య కోసం అన్ని మార్గాలను సద్వినియోగం చేసుకోవాలి

**నీట్ కోసం ప్రత్యేక శిక్షణ ఖర్చును తానే ఇస్తానని హామీ**

**స్టేట్ ర్యాంకర్ సాత్వికను అభినందించిన కార్పొరేషన్ కమిషనర్**

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 6 ప్రభాతవార్త:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ ఇ.సంతోష్ కుమార్తె సాత్విక ప్రభుత్వ ఆశ్రమ కళాశాలలో చదువుతూ గత మార్చి లో బైపిసి ప్రథమ సంవత్సరం 440 కి 436 సాధించింది. దసరా సెలవులు సందర్భంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె. సుజాత సోమవారం కార్యాలయంలో సాత్వికను శాలువాతో సత్కరించి అభినందించారు. ఇదే విధంగా శ్రద్ధగా చదివి వైద్య రంగంలో రాణించాలని, నీట్ కోసం ప్రత్యేక శిక్షణ కు అయ్యే ఖర్చు ను తానే ఇస్తానని తెలిపారు. ఈ సందర్భంగా సాత్వికకు అనేక సలహాలు సూచనలు చేశారు. వైద్య విద్య కోసం అన్ని మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని, లోతైన అధ్యయనం చేయాలని రెండు సంవత్సరాల చదువు రెండు గంటల్లో నిరూపించుకోవాలంటే తగిన విధంగా సన్నద్ధం కావాలని అందుకు తన తోడుపాటు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్ బాబు, సానిటరీ ఇన్స్పెక్టర్ అహ్మద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వీరభద్ర చారి,చావా రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సమృద్ధిగా ఇసుక లభ్యత



**కలెక్టర్ అనుదీప్**

**కూపన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుక సరఫరా**

**మధిర నియోజకవర్గ పరిధిలో ఇసుక లభ్యతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ప్రభాతవార్త, ఖమ్మం, అక్టోబర్ 6:**

ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు అవసరమైన స్థాయిలో ఇసుక లభ్యతను నిర్ధారించేందుకు అధికారులు సమర్థంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్, మధిర నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో ఇసుక లభ్యత పరిస్థితిని అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక సరఫరా నిరాటంకంగా కొన సాగించేందుకు అవసరమైన సమ న్వయం ఉండాలని సూచించారు. స్థానిక వనరులను వినియోగించి ఇసుక సరఫరా సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం లబ్ధిదారులకు నిర్మాణ పురోగతిని బట్టి బిల్లులు చెల్లించబడుతున్న నేపథ్యంలో, అవసరమైన మేరకు ఇసుకను ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆయన తెలిపారు. అదే సమయంలో ఇందిరమ్మ ఇండ్ల పేరిట అక్రమ రవాణా లేదా ఇసుక దోపిడీ జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇసుక సరఫరాకు మండల ఇంజనీరు సిఫార్సు మేరకు తహసిల్దార్ కూపన్ జారీ చేసి లబ్ధిదారులకు ఇసుక ఇవ్వాలన్నారు. మండల కేంద్రాల్లో అవసరమైన మేరకు ఇసుకను డంప్ చేయాలని, డంప్‌ల వద్ద రవాణాపై కఠిన నిఘా పెట్టాలని సూచించారు.సమావేశంలో పీడీ హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, తహసిల్దార్లు, ఎంపీడీఓలు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు అభినందన

**దమ్మపేట రూరల్ అక్టోబర్ 6 ప్రభాతవార్త :**



దసరా ఉత్సవాల సందర్భంగా దమ్మపేట మండలం రా సూరిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం, పశ్చిమగోదావరి జిల్లా వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలలో పార్కుల గండి యూత్ మూడో స్థానం సాధించింది. ఈ సందర్భంగా క్రీడాకారులను మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుత రావు,మాజీ సర్పంచ్ కొరస సాగర్, పంచాయితీ కార్యదర్శి సుజాత, గ్రామ పెద్దలు తదితరులు అభినందించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరిక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని చిన్నతనం నుంచే ఆటల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ప్రతి పోటీలోనూ గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.